తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాదాద్రి భువనగిరి
ఆదివారం 23 నవంబర్ 2025 | పేజీలు : 8
Follow :

## నిర్దేశిత లక్ష్యం ప్రకారం చేప పిల్లలు విడుదల పూర్తి చేయాలి

❍డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
❍మధిర నియోజకవర్గ పరిధిలోని నీటి వనరులలో 77 లక్షల చేప పిల్లల విడుదల
❍మధిర పెద్ద చెరువులో చేప పిల్లలను విడుదల



**మధిర, నవంబర్ 22 (జనంసాక్షి):**
నిర్దేశిత లక్ష్యం ప్రకారం నీటి వనరులలో చేప పిల్లలను విడుదల చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సంబంధిత అధికారులకు సూచించారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మధిర పెద్ద చెరువులో చేప పిల్లలను విడుదల చేసారు.ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర నియోజకవర్గ పరిధిలో ఉన్న నీటి వనరులలో 77 లక్షల చేప పిల్లలు విడుదల చేయనున్నట్లు తెలిపారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. చేప పిల్లల కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసి మత్స్యకారులకు లబ్ధి చేకూర్చాలని అన్నారు. మత్స్యకారుల ఆర్థిక పరిపుష్టికి ఈ కార్యక్రమం చేపపట్టామన్నారు.చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని డిప్యూటీ సీఎం తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబం కోసం స్వీయరక్షణ జాగ్రత్తలు తప్పనిసరి

ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరాలి
క్రాసింగ్ ల వద్ద జాగ్రత్తగా రోడ్డు దాటాలి - ఎస్పీ కె.నరసింహ

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ కె.నరసింహ అన్నారు.దీనిలో భాగంగా రాత్రింబవళ్లు పెట్రోలింగ్ నిర్వహిస్తూ పటిష్టంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రోడ్డు ప్రమాద స్థలాలను పరిశీలిస్తూ నివారణ చర్యలు తీసుకోవడం, గ్రామీణ రోడ్డు భద్రత కమిటీల ఏర్పాటు చేయడం లాంటి చర్యలు చేపట్టినట్లు చెప్పారు.శనివారం సూర్యాపేట టౌన్ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాంతో కలిసి జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి కొత్త వ్యవసాయ మార్కెట్ రోడ్ జంక్షన్ ను పరిశీలించారు.వాహనాల యొక్క వేగం, ప్రజల రాకపోకలు, రోడ్డు క్రాసింగ్, ఇంజనీరింగ్ లోపాలు, లైటింగ్ ఏర్పాట్లు, బారికేడ్ ల ఏర్పాటు మొదలగు అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా పోలీస్ నిరంతరం ప్రజల రక్షణ కోసం కృషి చేస్తుందన్నారు. ప్రజా భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తపనతో ముందుకు వెళ్తున్నామని సూచించారు.బ్లాక్ స్పాట్స్ వద్ద స్థానిక ప్రజలు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు.రోడ్డు ప్రమాద స్థలాల వద్ద స్థానిక ప్రజలు జాగ్రత్తగా ఉంటూ రోడ్లు దాటాలని విజ్ఞప్తి చేశారు.జాతీయ రహదారులపై వాహన నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, వేగ నియంత్రణతో వాహనాలు నడపాలని, రోడ్ల వెంట ఎక్కడపడితే అక్కడ వాహనాలను పార్కింగ్ చేయవద్దని తెలిపారు.ప్రమాదాల నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా 43 రోడ్డు ప్రమాద నివారణ కమిటీలను ఏర్పాటు చేశామని, రోడ్డు భద్రత పట్ల ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ప్రయాణ సమయంలో ముందు జాగ్రత్తలే శ్రీరామరక్ష అని, ప్రతి ప్రయాణం సురక్షితంగా గమ్యం చేరాలని కోరారు.

## గ్రామాలలో స్వైర విహారం చేస్తున్న వానర సేనాలు

### పట్టించుకునే నాథుడే లేడని బెంబేలెత్తుతున్న ప్రజలు

**వేములపల్లి నవంబర్ 22 (జనంసాక్షి):**
వేములపల్లి మండల కేంద్రంతోపాటు మండలం లోని పలు గ్రామాలలో కోతుల బెడద తీవ్రంగా ఉంది. గ్రామాల్లో కోతులు గుంపులు గుంపులుగా సంచరిస్తుండడంతో పాటు గ్రామస్తులపై దాడులు చేస్తున్నాయి. ఇళ్లలోకి వచ్చే తినుబండారాలను, ఆహార పదార్థాలను ఎత్తుకెళ్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. వాటిని తరిమితే తిరిగి దాడి చేస్తున్నాయని,కోతులదాడితోగాయాలపాలవుతున్నామ ని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ కోతులు దర్శన మిస్తున్నాయి వానరాల బారి నుంచి తప్పించు కోవడానికి పొద్దస్తమానం తలుపులు వేసుకొని ఉండాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఇళ్లపై ఉన్న. డిటిహెచ్ యాంటీలను , తొలగిస్తున్నాయని, నాన్న హంగామా సృష్టిస్తున్నాయి అంటున్నారు. ఇంటి ఆవరణలో ఉన్న చెట్లపై పండ్లు, కూరగాయలను వదలడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు, పంట చెలపై సైతం దాడుచేస్తున్నాయని వాపోతున్నారు. రోడ్లపై వానరాలు మందలుగా సంచరిస్తూ. దారిన వెళ్లే వారిపై దాడి చేస్తున్నాయి. దీంతో ప్రజలు బయటకు వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. పలు గ్రామాల్లో కోతుల దాడి చేసిన సంఘటనలు చాలా ఉన్నాయి. ప్రభుత్వాసుపత్రికి వారానికి ఒక్కరైనా కోతుల దాడిలో గాయపడి చికిత్స కోసం వెళుతున్నారు. నిత్యం ఏదో ఒక గ్రామంలో కోతుల దాడి ఘటనలు జరుగుతునే ఉన్నాయి.



ఇప్పటి కైనా అధికారులు పాలకులు స్పందించి కోతుల బెడద నుండి కాపాడాలని గ్రామప్రజలుకోరుకుంటున్నారు.

**ఆహార పదార్థాలు ఎత్తుకెళ్తున్నాయి**
గ్రామాల్లో కోతుల బెడద తీవ్రంగా ఉంది కోతులతో ప్రజలు అనే ఇబ్బందులు పడుతున్నారు ఇళ్లలో నుంచి ఆహార పదార్థాలు ఎత్తుకెళ్తున్నాయి తరుముతుంటే ఎదురుతిరిగిదాడికిదిగుతున్నాయి వెంటనే అధికారులు కోతులబెడదనునివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని లక్ష్మీదేవిగూడెం గ్రామానికి చెందిన పానుగుండ్ల హరి అన్నారు.మా గ్రామంలో కోతులు విపరీతంగా ఉన్నాయి. గ్రామం లో ఎక్కడ చూసిన కోతులు గుంపులు గుంపులు గా సంచరిస్తున్నాయి. కోతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము. మందలుగా సంచరిస్తూ ప్రజలపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. అధికారులు స్పందించిసమస్యనుపరిష్కరించాలనిలక్ష్మీదేవి గూడెం గ్రామానికి చెందిన శ్యామల సైదమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.

## యాంత్రికీకరణ వ్యవసాయంలో కాడెద్దుల నాగళ్ల దృశ్యం



**పెనుబల్లి, నవంబర్ 22 (జనంసాక్షి)**
వ్యవసాయంలో యాంత్రికీకరణ అభివృద్ధి చెందే క్రమంలో నాగళ్లు, కాడెద్దులు కనుమరుగయ్యాయి, ఎనభయ్యో దశకంలో వ్యవసాయంలో ట్రాక్టర్ల ప్రవేశం సమయంలో వాటిని వింతగా చూసేవాళ్లు,ఈరోజు పరిస్థితి రివర్స్ అయింది,ఈతరం వారికి వ్యవసాయంలో నాగళ్ల దృశ్యం వింతగా కనిపిస్తుంది,నేడు కాడెద్దులు, నాగళ్ళు కనుమరుగవుతున్నాయి,ఆనాడు మోతుబరి రైతుకైనా, సన్న కారు రైతుకైనా కాడెద్దులు లేని వ్యవసాయం లేదు,మెట్ట పంటగా వరి, మెరక పంటలుగా మిర్చి, మొక్కజొన్న, జొన్న, పెసలు, నువ్వుల, మినప తదితర పంటలు కాడెద్దులు, నాగలితొ దుక్కులుదున్ని, పైపాటుచేసి రైతులు సంప్రదాయ వ్యవసాయం చేసేవారు, కాలక్రమేణా యాంత్రికరణ వ్యవసాయం అభివృద్ధి లోకిరావడం,కాడెద్దులు, నాగళ్లు వ్యవసాయం తగ్గిపోయింది,

**శ్రీను జోనేబోయిన,పెనుబల్లి.**

# కేటీఎస్‌లో గ్రీన్ డే,మోడల్ విజిటేబుల్ మార్కెట్ డే సెలెబ్రేషన్స్

**దేవరకొండ, నవంబర్ 22(జనం సాక్షి)**
దేవరకొండ పట్టణంలోని కృష్ణ వేణి టాలెంట్ స్కూల్ లో శనివారం గ్రీన్ డే,మోడల్ విజిటేబుల్ మార్కెట్ డే సెలబ్రేషన్స్ ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులందరూ ఆకుపచ్చ రంగు దుస్తులు ధరించి పాఠశాలకు హాజరయ్యారు. తరగతి గదులు కూడా ఆకుపచ్చ నేపథ్య కళాఖండాలు మరియు పిల్లలు రూపొందించిన చేతి పనులతో అలంకరించ బడ్డాయి. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు మొక్కలను నాటారు.సేంద్రీయ పద్ధతిలో వాటి సాగు, అమ్మకాల బాధ్యతలను విద్యార్థులకే అప్పగించారు. పంట సాగు పద్ధతులు, వ్యాపార నైపుణ్యాలు, రైతుల శ్రమను విద్యార్థులు తెలుసుకునేలా ఈ కార్యక్రమం దోహదపడుతోంది. విద్యార్థులు ఇలా కూరగాయల అమ్మకాలను చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిమర్ల రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అమ్మ ప్రేమనిస్తే..చెట్టు ఆయువునిస్తుందని, పచ్చని చెట్లు రేపటి ప్రగతికి మెట్లు అని,ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని పచ్చదనాన్ని పెంపొందించాలని అన్నారు. చిన్ననాటి నుండే ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణ కూడా చేపట్టాలని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులలో సృజనాత్మకత అభ్యాసం మరియు పర్యావరణ అవగాహన పెంపొందించడం ద్వారా గ్రీన్ కలర్ డే వేడుక అద్భుతమైన విజయాన్ని సాధిస్తుందని అన్నారు.ఈ





కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ మొహమ్మద్ అన్వర్ హుస్సేన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## దాతల సహాయంతో విద్యార్థులకు దుస్తులు అందజేత

**నేరేడుచర్ల (జనంసాక్షి) :**
పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల, మండల ప్రాథమిక పాఠశాలలలో చదువుతున్న పేద విద్యార్థులను ప్రోత్సహిస్తూ దాతలు ఇందూరు చెందిన షికాకోళ్ల శ్రీనివాస్ పద్మ దంపతులు 300 పైన విద్యార్థిని విద్యార్థులకు దుస్తులను ప్రధానోపాధ్యాయులు బట్టు మధు చేతుల మీదుగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విద్యార్థులకు అందించారు. అనంతరం సామాజిక కళాకారులు బాదే నరసయ్య, దప్పు సతీష్ ద్వయం బాల కార్మిక వ్యవస్థ,డ్రగ్స్ గంజాయి మత్తు,మాదక ద్రవ్యాల నిర్మూలన,సైబర్ క్రైమ్స్, బాల్య వివాహాల,అవగాహన కై ప్రదర్శించిన కళారూపాలు,పాటలు విద్యార్థులను అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.సైదులు,ఆర్. శౌరి, ఎన్. వెంకటేశ్వర్లు, ఎం.మాధవి, ఎం. నాగమణి, భానుమతి,అన్నపూర్ణ, ప్రాథమిక పాఠశాలల, ప్రధానోపాధ్యాయులు వై. సత్యనారాయణ రెడ్డి, ఆర్. శ్రీనయ్య, అక్కయ్య బాబు,చందమల్ల వెంకన్న, శ్యామ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



## విద్యార్థినికి ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం

తుంగతుర్తి నవంబర్ 22 (జనం సాక్షి)
మండల పరిధిలోని గొట్టిపర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని యొక్క తండ్రి అనారోగ్యంతో మరణించడంతో స్పందించిన పాఠశాల ఉపాధ్యాయ బృందం శనివారం తమ వంతుగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ మేరకు జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని జలగం రంజిత యొక్క కుటుంబ సభ్యులకు ఉపాధ్యాయ బృందం ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శ్రీహరి, ఉపాధ్యాయులు తిరుమల్ రెడ్డి, పి పుల్లయ్య, ఎం రమేష్, జి సురేందర్ కే కిరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## బిసి రాజ్యాధికార సమితి మండల అధ్యక్షుడిగా సిలువేరు శ్రీధర్

**కొండమల్లేపల్లి, నవంబర్ 22 (జనంసాక్షి):**



బిసి రాజ్యాధికార సమితి కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడుగా మండల కేంద్రానికి చెందిన సిలివేరు శ్రీధర్ ను శనివారం మండల కేంద్రంలో జరిగిన దేవరకొండ నియోజకవర్గ సమావేశంలో కన్వీనర్ కర్ణకంటి కిరణ్ నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిలువేరు శ్రీధర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నియమాకానికి సహకరించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ చిరంజీవి, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, బిసి జేఏసీ జిల్లా కన్వీనర్ కర్నాటి యాదగిరిలకు కృతజ్ఞతలు తెలిపారు. బిసిల రిజర్వేషన్లు, హక్కుల, ఆశయ సాధన కోసం బిసిలను ఐక్య పరిచి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కర్ణకంటి రజనీకాంత్, బొడ నాగరాజు యాదవ్, గుండూరి రఘుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### కోతులు, విధికుక్కల బారినుండి

# ప్రజలను కాపాడాలి

### సిపిఐ మండల అధ్యక్షులు గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి

**కొండమల్లేపల్లి, నవంబర్ 22 (జనంసాక్షి):**



కొండమల్లేపల్లి పట్టణంలో కోతులు, వీధి కుక్కల బెడదను అరికట్టి వాటిని దూర ప్రాంతాలకు తరలించాలని కోరుతూ శనివారం సాగర్ రోడ్ తిరుమల నగర్ కు చెందిన పలువురు ముఖ్యులు గ్రామ పంచాయతీ కార్యదర్శి డాకు నాయక్ కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో కోతుల, వీధి కుక్కలతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని అన్నారు. కోతులు ఇంట్లో ఉన్న ఆహార పదార్థాలను తీసుకవెళ్ళడమే కాకుండా ఇంటిపైన ఆరవేసుకున్న బట్టలను చిందరవందరగా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న పిల్లలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయన్నారు. కోతుల సమస్యలతో పాటు వీధి కుక్కలు గుంపులు గుంపులుగా కాలనీల్లో తిరుగుతూ ద్విచక్రవాహనాలకు అకస్మాత్తుగా అడ్డంగా వస్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. గ్రామపంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి కోతులు, కుక్కల బెడదను అరికట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల నగర్ కాలనీ వాసులు గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి, సురకారపు చిన మారయ్య, నీలా లక్ష్మయ్య, జెట్లమోని యాదయ్య, బుచ్చిరెడ్డి, నగేష్, ముచ్చర్ల కరుణాకర్, వెంకటేశ్వర్లు, కామిశెట్టి శ్రీనివాస్, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పరీక్షలు ప్రశాంతవాతావరణంలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని మహాత్మాగాంధీ విశ్వ విద్యాలయం ఏసీఓఈ (అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్) లక్ష్మీప్రభ తెలిపారు. శనివారం శ్రీక్రాంతి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులకు నిర్వహిస్తున్న మొదటి సెమిస్టర్ పరీక్షలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమయానుకూలంగా పరీక్షా పత్రాలను డౌన్లోడ్ చేసుకుని నిబంధనల ప్రకారం పరీక్షలను నిర్వహించాలని అన్నారు. కేంద్రంలో విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మౌలిక వసతులను ఆమె పరిశీలించారు. ఆమె వెంట సిట్టింగ్ స్క్వాడ్ సతీష్, శ్రీక్రాంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గుంటోజు ఆంజనేయులు, ఏఓ యర్రమాద గోవర్ధన్ రెడ్డి, నరేంద్రాచారి తదితరులున్నారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి.**

# రాజకీయాలకు అతీతంగా ప్రజాసేవ.. పేదలకు అండగా రాజన్న

❍ తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దగొని మౌనిక గౌడ్ ❍ సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా నిరంతర సేవలు
❍ నియోజకవర్గంలో 1475 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు ❍ 4,500 మందికి పైగా ఉచితంగా కళ్లజోళ్లను పంపిణీ

**చౌటుప్పల్ నవంబర్ 22 (జనంసాక్షి)**
మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజాసేవలో, ఆపదలో ఉన్న వారి పేదవారిని ఆదుకోవడంలో రాజకీయాలకు అతీతంగా ముందుంటారని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పెద్దగొని మౌనిక గౌడ్ అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని మునుగోడు ఆపద్బాంధవుడని కొనియాడారు. ఆపదలో నేను ఉన్నాను అనే భరోసా రాజగోపాల్ రెడ్డి కేవలం నియోజకవర్గానికే పరిమితం కాకుండా, ఎక్కడ ఎవరికి కష్టం వచ్చినా, ఆపద వచ్చినా 'నేను ఉన్నాను' అంటూ సహాయం చేయడానికి ముందు వరుసలో ఉంటారని మౌనిక గౌడ్ తెలిపారు. ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలను, అనారోగ్యం తో బాధపడుతున్న వారిని వ్యక్తిగతంగా ఎన్నోసార్లు ఆదుకున్నారని గుర్తుచేశారు. ఫౌండేషన్ ద్వారా విస్తృత సేవలు ఎమ్మెల్యేగా ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తూనే, మరోవైపు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ఆమె వివరించారు. పేద విద్యార్థులకు ఆర్థిక సాయం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు, కంటి పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయన్నారు. వైద్య సేవలు, ఆరోగ్యమే మహాభాగ్యమని నమ్మే రాజగోపాల్ రెడ్డి, ఇప్పటివరకు మునుగోడు నియోజకవర్గంలో 1,475 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయించారని వెల్లడించారు. అలాగే, 4,500 మందికి పైగా ఉచితంగా కళ్లజోళ్లను పంపిణీ చేశారని తెలిపారు. రాజగోపాల్ రెడ్డి అందించే ఈ నిస్వార్థ సేవలు పార్టీలకు, రాజకీయాలకు అతీతమైనవని, ప్రజాసేవలో ఆయనకు గల అంకితభావం ఎందరికో ఆదర్శనీయమని కొనియాడారు.



# విద్యకు కొత్త నిర్వచనం స్మార్ట్ కిడ్జ్

## పుస్తకాలకే పరిమితం కానీ విద్య.. స్మార్ట్ కిడ్జ్ ప్రత్యేకత



**ఖమ్మం, నవంబర్ 22 (జనంసాక్షి)**

ఖమ్మం నగరంలో దశాబ్ద కాలంగా విద్యా రంగంలో విశ్వాసాన్ని, నాణ్యతను నిలబెట్టుకున్న పాఠశాల స్మార్ట్ కిడ్స్. ఈ విద్యాసంస్థకు కరస్పాండెంట్‌గా సేవలందిస్తున్న చింతనిప్పు కృష్ణ చైతన్య విద్యను వ్యాపారంగా కాదు, సేవగా భావించి పాఠశాలను స్థాపించారు. తక్కువ ఫీజుతోనే కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తూ, ప్రతి విద్యార్థి భవిష్యత్తు బలపడేలా కృషి చేస్తున్నారు. నేటికాలంలో ర్యాంకుల కోసం, పేరుప్రఖ్యాతుల కోసం విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తున్న పాఠశాలలు ఎన్నో ఉన్నాయి. ఉదయం నుంచి రాత్రి వరకు పిల్లలను చదువు యంత్రాలుగా మారుస్తున్న పరిస్థితుల్లో, స్మార్ట్ కిడ్జ్ మాత్రం విద్యార్థుల ఆనందం, మానసిక ఆరోగ్యం, సృజనాత్మకతలను ముందుపెట్టి పనిచేస్తోంది. ఇక్కడ ప్రతి విద్యార్థి అభివృద్ధి తమ బాధ్యతగా పాఠశాల యాజమాన్యం పనిచేస్తోంది.



**పుస్తకాలకే పరిమితం కాని విద్య**

"ప్రపంచాన్ని చూడగానే నిజమైన పాఠం మొదలవు తుంది" అన్న భావనతో స్మార్ట్ కిడ్స్ పాఠశాల కేవలం బోర్డు మీద బోధించే పాఠాలకు మాత్రమే కట్టుబడి ఉండదు. విద్యార్థులు ప్రతి విషయం క్షేత్రస్థాయిలో అనుభవించి నేర్చుకునేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

విద్యార్థులను తరచూ ఖమ్మం నగరం తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న పోస్టాఫీస్, పత్తి పంట, వరి పొలాలు, క్రీడా మైదానాలు, కూరగాయల మార్కెట్, అగ్నిమాపక కేంద్రం, మొక్కల నర్సరీ, పోలీస్ స్టేషన్లు, పారిశ్రామిక ప్రాంతాలు, పార్కులు ఇలా ఒకటేమిటి విద్యార్థులకు జీవితంలో ఉపయోగపడే ప్రతి క్షేత్రానికి తీసుకెళ్లి వాటిపై పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తున్నారు. ఇలాంటి పర్యటనలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచి, నేర్చుకున్న విషయాలు జీవితాంతం గుర్తుండేలా చేస్తాయి. కేవలం పుస్తకాలలో చదివిన సమాచారం కంటే, ప్రత్యక్ష అనుభవం విద్యార్థులను మరింత మెరుగైన జ్ఞానంతో, స్పష్టమైన అవగాహనతో తీర్చి దిద్దుతుంది.





**సేవాభావంతో ముందడుగు**

విద్యార్థుల్లో సేవాభావం, సోదరభావం, నైతికత, మానవీయ విలువలు వికసించేందుకు స్మార్ట్ కిడ్స్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోంది. భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులను తయారు చేయడం ఈ పాఠశాల ప్రధాన ధ్యేయం.

### విద్య అంటే భవిష్యత్తుకు పునాది

**చింతనిప్పు కృష్ణ చైతన్య, కరస్పాండెంట్**

'దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుంది' అన్న నానుడిని నిజం చేస్తూ ప్రతి విద్యార్థి అభివృద్ధి కోసం అభిమానంతో, ఆప్యాయతతో స్మార్ట్ కిడ్స్ పాఠశాల ప్రయాణం కొనసాగుతోంది. తక్కువ ఫీజులతో కార్పొరేటర్ స్థాయి విద్యతోపాటు, విలువలతో కూడిన విద్యను అందిస్తూ ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్ది సమాజానికి అందించడమే తన లక్ష్యం. మా పాఠశాల మరి ఇతర పాఠశాలతో పోలిక లేకుండా, పోటీ పడకుండా నాణ్యమైన విద్యను ఆహ్లాదకరమైన వాతావరణంలో అందిస్తూ ముందుకు సాగుతున్నాం.







# విధేయతకు దక్కిన గౌరవం

## దీపక్ చౌదరిని వరించిన నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవి
## హర్షం వ్యక్తంచేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



**ఖమ్మం, (జనంసాక్షి ):** ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవి కాంగ్రెస్ పార్టీ వీర విధేయుడు నాగండ్ల దీపక్ చౌదరిని వరించింది. దీపక్ చౌదరి తొలి నుండి కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పేరు తెచ్చుకున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరితో సత్సంబంధాలు కలిగిన నేతగా ఈయనకు పేరు ఉంది. కాంగ్రెస్ పార్టీలో అందరూ నాయకులతో సన్నిహిత సంబంధాలు కలిగి అజాతశత్రువుగా పేరు తెచ్చుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ పార్టీ కోసం ఖమ్మం నగరంలో అవిశ్రాంతంగా పనిచేశారు. గత ప్రభుత్వం హయాంలో అనేక నిర్బంధాలను ఎదుర్కొన్న చరిత్ర ఆయన సొంతం. గతంలో ఈయన కార్పొరేటర్ గా పనిచేశారు. గత కార్పొరేషన్ ఎన్నికల్లో అతి స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు. అయినప్పటికీ డివిజన్లో ప్రతి ఇంటికి తిరుగుతూ సమస్యలను పరిష్కరిస్తూ, కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తున్నారు. గతంలోనూ పార్టీలో వివిధ పదవులు నిర్వర్తించి, కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలలో తన వంతు కృషి చేశారు. కాంగ్రెస్ పార్టీ పట్ల నిబద్ధత గల కార్యకర్తగా పేరు తెచ్చుకున్న నాగండ్ల దీపక్ చౌదరి కి ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవి రావడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేయడంలో తన వంతు కృషి చేయడంతో పాటు, ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీని తిరుగులేని శక్తిగా నడిపేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నాగండ్ల దీపక్ చౌదరి తెలిపారు.

# ఎక్సైజ్ అధికారులపై జనంసాక్షి ఎఫెక్ట్

## ఇద్దరు అధికారులపై ఉన్నతాధికారుల చర్యలు
## అచ్చంపేట ఒకరు.. కొల్లాపూర్‌కు మరొకరు బదిలీ
## 'జనంసాక్షి' కథనాలకు స్పందన

**మహబూబ్ నగర్ బ్యూరో, నవంబర్ 22 (జనంసాక్షి)**

ఆబ్కారీ అధికారుల చేతివాటాన్ని వెలుగులోకి తెచ్చిన 'జనంసాక్షి' కథనానికి స్పందన లభించింది. బెల్టు షాపుల నుంచి కల్లు దుకాణాలదాకా జరుగుతున్న బాగోతాన్ని బయటపెట్టిన నేపథ్యంలో ఇద్దరు అధికారులపై ఉన్నతాధికారులు చర్యలకు దిగారు. ఇద్దరిని వేర్వేరు ప్రాంతాలకు బదిలీ చేశారు. ఈ నెల 8, 13వ తేదీల్లో 'జనంసాక్షి' ప్రచురించిన రెండు కథనాలు ఆబ్కారీ శాఖలో జరుగుతున్న అవినీతిని బహిర్గతం చేశాయి. ఉన్నతాధికారుల పేర్లు చెప్పి అక్రమంగా దండుకుంటున్నారని, కురుమూర్తి ఉత్సవాలను సైతం ఆదాయ వనరుగా వినియోగించుకున్నారని, అడ్డగోలుగా రేట్లు పెంచి ప్రజలను గుల్ల చేస్తున్నట్టు 'జనంసాక్షి' కథనాల్లో










వెల్లడైంది. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టిన ఉన్నతాధికారులు మహబూబ్‌నగర్ ఆబ్కారీ అర్బన్ ఏస్సై సుష్మా రెడ్డిని అచ్చంపేటకు, మహబూబ్‌నగర్ రూరల్ ఏస్సై సుధాకర్ రెడ్డిని కొల్లాపూర్‌కు బదిలీచేస్తూ మహబూబ్ నగర్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాలు జారీచేశారు. తప్పుడు దారిలో వెళ్తున్న ఎక్సైజ్ అధికారుల పనిపట్టిన 'జనంసాక్షి' కథనాల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ముంత మల్లయ్య చిత్రపటానికి నివాళులర్పించిన పలువురు ప్రముఖులు




**కల్లూరు నవంబర్ 22 (జనంసాక్షి)..**
కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ముంత మల్లయ్య ఇటీవల మృతి చెందగా శనివారం చెన్నూరులో మాదాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన ముంత మల్లయ్య సంస్మరణ సభ జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ బలోపేతం కోసం ముంత మల్లయ్య అందించిన సేవలను కొనియాడారు. అదేవిధంగా సంస్మరణ కార్యక్రమంలో మాజీ శాసనసభ సభ్యులు సండ్ర వెంకట వీరయ్య సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదిరి రమేష్ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి డిసిసిబి మాజీ అధ్యక్షులు కూరాకుల నాగభూషణం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ చలమాల విటల్ రావ్ తుషాకుల లింగయ్య పార్టీ సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావు శీలం పకీరమ్మ మండల కమిటీ సభ్యులు తన్నీరు కృష్ణవేణి ముదిగొండ అంజయ్య దోమతోటి పుల్లయ్య సామినేని హనుమంతరావు బట్ట నరసింహారావు గంపల శ్రీనివాస్ రావు రేసు నాగేశ్వరరావు మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్ టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపురామారావు తదితరులు పాల్గొని ముంత మల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

# సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థుల స్టడీ టూర్

## అడవుల సంరక్షణ మనందరి బాధ్యత : తల్లాడ రేంజ్ ఫారెస్ట్ గట్టు గూడెం డిఆర్ఓ సురేష్ కుమార్



**చంద్రుగొండ, నవంబర్ 22 (జనంసాక్షి):**
అడుగుల సంరక్షణ మనందరి బాధ్యతని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడితే పర్యావరణానికి ఎటువంటి ముప్పు వాటిల్లదని తల్లాడ ఫారెస్ట్ రేంజ్ గట్టుగూడెం డిఆర్ఓ పి సురేష్ కుమార్ తెలిపారు. శనివారం చంద్రుగొండ మండల పరిధిలోని అయ్యన్నపాలెం సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు స్టడీ టూర్ లో భాగంగా బెండలపాడు అటవీ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ సురేష్ కుమార్ విద్యార్థులకు పర్యావరణం పై అవగాహన కల్పిస్తూ పలు విషయాలను తెలియజేశారు. ప్రధానంగా కాలుష్యం బారిన పడుతున్న పలు పట్టణాలలో ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని పల్లెలలో అటవీ ప్రాంతం దగ్గర్లో ఉన్న వారికి తగినంత ఆక్సిజన్ లభించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు అడవుల ఉపయోగాన్ని తెలియజేశారు. వైల్డ్ లైఫ్ ఎక్స్పర్ట్ సుజిత్ మాట్లాడుతూ బెండలపాడు అటవీ ప్రాంతంలోని కనిగిరి గుట్టల్లో అనేక రకాల జాతులైన పక్షులు వన్యప్రాణులు నివసిస్తున్నాయని తెలుపుతూ వాటి సంరక్షణకు అడవుల పెంపకం తప్పనిసరి అని తెలియజేశారు. తల్లాడ రేంజ్ పరిధిలోని ఎఫ్ ఆర్ ఓ జి ఉమా ఆధ్వర్యంలో బీట్ ఆఫీసర్లు నాగరాజు లావణ్య నవీన్లు పాల్గొనగా. సెయింట్ జోసెఫ్ పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ లతా, కోఆర్డినేటర్ ఆఫ్రిది విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం

## పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్






**కల్లూరు నవంబర్ 22(జనం సాక్షి)..**
కల్లూరు మండలం పేరువంచ గ్రామంలో శనివారం జరిగిన పలు శుభ కార్యక్రమాల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోశ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయంలో, ఆంజనేయ స్వామి ఆలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగిన అయ్యప్పస్వాముల ఇరుముడి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకుల ఆశీర్వాదం తీసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం శబరిమలై సన్నిధానం అయ్యప్ప స్వామి దర్శనానికి అయ్యప్ప మాల ధరించి ఇరుముడలతో తరలి వెళ్తున్న స్వాములకు స్వయంగా అన్న ప్రసాదం వడ్డించారు. అదేవిధంగా భక్తులకు ప్రజలకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి మండల కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, ఆళ్లకుంట నరసింహారావు, పేరువంచ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీసర మోహన రెడ్డి నిర్మల దంపతులు,, కీసరమధుసూదన్ రెడ్డి, పరిమి భరత్, గోపాల్ రావు, కొండపల్లి మురళి, కార్యకర్తలు అభిమానులు స్థానిక గ్రామస్తులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మధిర మండల ఏవో

**మధిర, నవంబర్ 22 (జనంసాక్షి):**
మధిర మండలం పిఏసిఎస్ ఖమ్మం పాడు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం మధిర మండల ఏవో కనకం సాయి దీక్షిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ధాన్యం దిగుబడి ఎలా ఉంది అని రైతులను అడిగి తెలుసుకున్నారు.. రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన ప్రతి గింజను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోనుగోలు చేస్తుందని, దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు.. రైతులకు న్యాయమైన మద్దతు ధర, సమాయానికి కోనుగోలు, చేస్తామని తెలియజేశారు ఏ గ్రేడ్ రకానికి రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 మద్దతు ధర కల్పిస్తుందని,సన్నాలకు రూ. 500 బోనస్ ఇస్తుందని చెప్పారు..రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. ఈ సొసైటీ డైరెక్టర్ దొండపాటి సత్యనారాయణ గారు మరియు వడిత్య లాల్ గారు మరియు పత్తేపురపు సంగయ్య గారు మరియు ఖమ్మంపాడు ఏ ఈ ఓ సుష్మ, సొసైటీ సీఈఓ యర్రం శ్రీనివాస రెడ్డి, సొసైటీ సిబ్బంది ఆదిలక్ష్మి, గ్రామ రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వం రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి

## జవ్వాజి సత్యనారాయణ యాదవ్

**వేములపల్లి నవంబర్ 22(జనంసాక్షి):**
ప్రస్తుత సీజన్ లో రైతులకు ప్రభుత్వం యూరియా కొరత లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జవ్వాజి సత్యనారాయణ యాదవ్ అన్నారు. శనివారం వేమలపల్లి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ లో కాంగ్రెస్ ప్రభుత్వనిర్లక్ష్యం, ముందుచూపు లేకపోవడంతో యూరియ సక్రమంగా ఇవ్వకపోవడంతో రైతులు ఎన్నో రకాలుగా ఇబ్బందులు పొడగా రైతులకు అందాల్సిన యూరియా పక్కదారి పట్టిందని ఆయన ఆరోపించారు. వ్యవసాయం పనులలో నిమగ్నం కావాల్సిన రైతులు యూరియా కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఎన్నో అవస్థలు పడ్డారని, ఈ సీజన్లో తిరిగి అటువంటివి సంఘటనలు పునరుత్వం కాకుండా ప్రభుత్వం రైతులకు సక్రమంగా అవసరమైన మేరకు యూరియాను సరఫరా చేయాలని ఆయన అన్నారు. అన్ని ప్రాథమిక వ్యవసాయ రైతు సహకార సంఘాలలో ఫర్టిలైజర్ దుకాణాలలో ఎటువంటి అవతవకలకు తావు లేకుండా లేకుండా రైతులకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పెదమాం భరత్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చిర్ర సాంబమూర్తి యాదవ్, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లాకార్యదర్శికర్రదామోదర్ రెడ్డి,మండల పార్టీ ఉపధ్యక్షులు పెదమాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# సిఐటియు 4వ జిల్లా మహాసభను విజయవంతం చేయాలి

**మణుగూరు, నవంబర్ 22 (జనంసాక్షి):**
కాలం మారిన కార్మికుల కష్టాలు మారడం లేదని సిఐ టియూ వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు అన్నవరపు కనకయ్య అన్నారు. శనివారం సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు... ఏండ్లు గడుస్తున్న కార్మికులకు న్యాయం జరగటం లేదు. కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కొత్త పద్ధతులు సృష్టించి కార్మికులకు అన్యాయం చేస్తున్నారు.. మణుగూరు ఏరియాలో 78 నుంచి సిఐటియు ఆవిర్భవించి అనేక పోరాటాలు చేసి కార్మికులకు న్యాయం చేసింది ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కార్మికుల కోసం అనేక పోరాటాలు చేసిన ఘనత సిపిఎం కు ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను మార్చి 4 కోడ్ లుగా విభజించి కార్మికులకు అన్యాయం చేస్తుంది. దేశవ్యాప్తంగా ఎన్నో సమ్మెలు చేసింది. కార్పొరేట్ సంస్థల ముసుగులో కార్మికులకు తీరని అన్యాయం చేస్తుంది. కొత్తగూడెం జిల్లాలో ఐటిసి, హెవీ వాటర్ ప్లాంట్, బి టి పి ఎస్, సింగరేణి సంస్థలలో పనిచేసే కార్మికులు శ్రమకు తగ్గ వేతనాలు పొందలేకపోతున్నారు. కే బ్రహ్మచారి మాట్లాడుతూ... కార్మికుల శ్రమను దోచుకుంటున్నారు పనికి తగ్గ ఫలితం లేకుండా పోతుంది వాళ్లకు చెల్లించాల్సిన పీఎఫ్ గానీ ఈఎస్ఐ కానీ




ఇంతవరకు అందుబాటులో తీసుకురాలేదు చాలామంది కార్మికులు ఈ ఎస్ఐ హాస్పిటల్ లేక శక్తికి మించి ఖర్చు చేసుకుంటున్నారు. జిల్లా ఏరియాలో అనేక సంస్థలు ఉన్నప్పటికీ కూడా ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మించకపోవడం కార్మికులకు తీరని లోటుగానే ఉంది. అత్యధిక శాతం కార్మికులు ఉన్న ఏరియాలో ఈఎస్ఐ హాస్పిటల్ వల్ల ఎంతోమంది కార్మికులు లబ్ధి పొందుతారని అన్నారు. చాలీచాలని జీతం తో కుటుంబం గడవడం కష్టం ఉన్న ఈ రోజుల్లో ఆసుపత్రులకు వెళ్తే లక్షల్లో ఖర్చు అవుతుంది. అలాంటివారి కోసం ఈఎస్ఐ హాస్పిటల్ కార్మికులకు మేలు చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘ అధ్యక్షులు నెల్లూరి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు అన్నవరపు కనకయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సాంబశివరావు, సిఐటియు మండల కన్వీనర్ కొడిశాల రాములు తదితరులు పాల్గొన్నారు.



దివంగత ఎఫ్ఆర్ఓ చలమల శ్రీనివాసరావుకు

# ఘన నివాళులు

**చంద్రుగొండ, నవంబర్ 22 (జనంసాక్షి ):**
అటవీ సంరక్షణలో తనదైన శైలిలో పాత్ర వహించిన దివంగత ఎఫ్ఆర్ఓ చలమల శ్రీనివాసరావు సేవలు అభినందనీయమని కొత్తగూడెం ఎఫ్ డి ఓ కోటేశ్వరరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని బెండలపాడు శివారు అటవీ ప్రాంతంలో దివంగత ఎఫ్ఆర్ఓ చలమల శ్రీనివాసరావు స్మృతి వనంలో తృతీయ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన శిలాఫలకం వద్ద పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అటవీ సంరక్షణలో తమ ప్రాణాలను సైతం కోల్పోయి ఎందరికో ఆరాధ్యుడైన దివంగత చలమల శ్రీనివాసరావు అందరికీ ఆదర్శప్రాయుడని అన్నారు. అనంతరం ఎర్రబోడులో గొత్తి కోయిలతో మాట్లాడుతూ అక్రమంగా పోడు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ జూలూరుపాడు టేకులపల్లి కొత్తగూడెం రామవరం రేంజ్ పరిధిలోని డిఆర్ఓ లు ఎఫ్ ఆర్ వో లు సెక్షన్ ఆఫీసర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలి...

**సిఐటి యు జిల్లా సహాయ కార్యదర్శి కానుగు లింగస్వామి డిమాండ్**

**కనగల్, నవంబర్ 22 (జనంసాక్షి)**



కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దుచేసి కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కొనసాగించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కానుగు లింగస్వామి కేంద్ర ప్రభుత్వం అని డిమాండ్ చేశారు. శనివారం వేముల నాగయ్య స్మారక భవనము లో సిఐటియు మండల సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా లింగస్వామి హాజరై మాట్లాడుతూ 1970 సంవత్సరములో ఏర్పడిన సిఐటియు సంఘం కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ ప్రభుత్వాలను మెడలు వంచి అనేక హక్కులను సాధించుకుందని గుర్తు చేశారు. ప్రధాని మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి కార్మికుల హక్కులకు భంగం కలిగే4 లేబర్ కోడ్ చట్టాన్ని తీసుకువచ్చి కార్పొరేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం చేస్తుందని ఈ ప్రయత్నాలను కార్మిక సంఘాలు ఏకమై పోరాటాలు చేయకపోతే భవిష్యత్తులో కార్మికులకు పెను ప్రమాదం జరుగుతుందని తెలియజేశారు. ఈనెల 28,29 తేదీలలో నల్లగొండలో సిఐటి యుజిల్లా సభలు జరుగుతాయని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సీఐటీయూ మండల కన్వీనర్ గా పర్వతగిరి గ్రామానికి చెందిన నెలగంధరాశి లింగయ్యను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకుల దాసరి నరసింహ కొలుపుల యాదయ్య, బురకల నరసింహ, జీవనజ్యోతి, రాములు, శేఖర్ రెడ్డి, తదితరులున్నారు.

బిసి లను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన

# 42 శాతం హామీ చతికలపడింది

**చర్ల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు**

**చర్ల జనంసాక్షి :**



బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ హామీని తుంగలో తొక్కి పంచాయతీ ఎన్నికల్లకు రావడం బిసి లను మోసం చేయడమే 50 శాతం రిజర్వేషన్లు దాటకూడదని సుప్రీంకోర్టు తీర్పు ఉన్న అడవుడిగా బిసిల ఓట్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేసారు ఇప్పుడు కోర్టులో ఉందని మళ్లీ పాత రిజర్వేషన్లు పై ఎన్నికలకు వస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ పరంగా 42 శాతం బిసిలకు రిజర్వేషన్లు కలిపిస్తామని ఒకపక్క మాయమాటలు చెప్పడం వలన బిసిల మనోభావాలను దెబ్బతీస్తున్నయీ పంచాయతీ స్థానిక ఏన్నికలో పార్టీ గుర్తు ఉండదు బిసిలకు 42 శాతం ఇస్తామని హామీ ఇవ్వడం ఎంత మోసం ఇది బిసిలందరు పరిశీలన చేస్తున్నారు తప్పనిసరిగా పంచాయతీ ఎన్నికల్లో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పుతారని తెలియజేసారు బీసీ రిజర్వేషన్ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ ఏం పోరాటం చేసింది ఢిల్లీలో మీరు చేసిన పోరాటం ఏంటి చట్టబద్ధంగానే బీసీలకు%జు‌‌ం% 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందే. బీజేపీ ఎంపీ లు కేంద్రాన్ని ఎందుకు అడగరు మోడీ ని ఒప్పించి బీసీ బిల్లు పాస్ చేయించాలి కదా బీసీ రిజర్వేషన్ అంశాన్ని బీజేపీ ఎంపీ లు పార్లమెంటు లో ఎందుకు ప్రస్తావించలేదు కాంగ్రెస్, బీజేపీలు బీసీ లను మోసం చేస్తున్నాయి ఈ రెండు పార్టీల అధికారంలో ఉన్నాయి బీసీ రిజర్వేషన్ కు బీఆర్ఎస్ కట్టుబడి ఉంది అసెంబ్లీ తీర్మానం కూడా బీఆర్ఎస్ చేసింది మహిళ బిల్లు కూడా బీఆర్ఎస్ పోరాటం ఫలితమే బీసీ రిజర్వేషన్ ఇవ్వకపోతే మరొక పోరాటం తెలంగాణ రాష్ట్రంలో మొదలవుతుంది అనేక ఉద్యమాలు పుట్టిన గడ్డ తెలంగాణలో బిసిల ఆత్మగౌరవాని కాపాడుకోవడానికి ఉద్యమంచేపడతారని తెలియజేసారు.

## ఈ నెల 28న భగవద్గీత ప్రతిభా పోటీలు

**సూర్యాపేట(జనంసాక్షి):**
భగవద్గీత జయంతిని పురస్కరించుకొని దేవా లయాలు, ధార్మిక సంస్థల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా స్థాయి పాఠశాల విద్యార్థులకు ఈనెల 28న జిల్లా కేంద్రంలోని భగవద్గీత మందిరంలో భగవద్గీత ప్రతిభా పోటీలు నిర్వహిస్తున్నట్లు పోటీల నిర్వాహకులు నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీధర్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోటీలలో భాగంగా 1 నుండి 5వ తరగతుల విద్యార్థులు నిర్దేశించిన 10 భగవద్గీత శ్లోకాలు కంఠస్థం చేయాలని, 6 నుండి 10 తరగతుల విద్యార్థులు భగవద్గీత లోని 1 నుండి 6 అధ్యాయాలపై ప్రతిభా పరీక్షకు సిద్ధం కావాలని కోరారు.పోటీలలో పాల్గొనేవారు ఈ నెల25వ తేదీలోపు తమ పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు.మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9848749022లో సంప్రదించాలని తెలిపారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
ఇటీవల స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నల్గొండలోని మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన క్రికెట్ సెలక్షన్స్ లో సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించబడుతున్న ఎమ్మెస్ కె ప్రసాద్ ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న 12 మంది క్రీడాకారులు వివిధ కేటగిరీలలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు అకాడమీ హెడ్ కోచ్ షేక్ ఉస్మద్ శనివారం తెలిపారు.అండర్ 14 విభాగంలో జిల్లేపల్లి కనిష్క్, యర్రంశెట్టి రిశాంక్, కౌశిక్, తరుణ్ అండర్ 16 విభాగంలో ఎండీ.ఆహిల్ పాల్, అఖిలేష్ యాదవ్, కుశ్లేశ్వర్, అండర్ 19 విభాగంలో విష్ణు, శివ, ధనుష్ పుష్కర్, అండర్ 17 గర్ల్స్ విభాగంలో పల్లవి ఎంపికయ్యారని తెలిపారు.అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో మాజీ చీఫ్ సెలక్టర్, మాజీ క్రికెటర్ ఎమ్మెస్ కే ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న క్రికెట్ అకాడమీ మారుమూల ప్రాంతంలో క్రీడాకారుల్లో ఉన్నటువంటి నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.




# ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జీవో ప్రతులు దగ్ధం

కల్లూరు నవంబర్ 22(జనం సాక్షి)




కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా విభజిస్తూవిడుదల చేసిన జీవో ప్రతులను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కల్లూరులో టి యు సి ఐ ఆధ్వర్యంలో జీవో ప్రతులను శనివారం దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు ఏ వెంకన్న , జిల్లా నాయకులు కే పుల్లారావు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను సవరణ చేస్తూ, కార్మిక హక్కులను కాలరాసే విధంగా ,కార్మికుల శ్రమలను కార్పొరేట్ కంపెనీలకు దోచి పెట్టే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విధానాలు ఉన్నాయని, ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు ఏడుకొండలు, వెంకట్రావు, వీరయ్య, ముత్తయ్య, పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన లంబాడి సంఘాల జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సురేష్ నాయక్

**టేకులపల్లి, నవంబర్ 22(జనంసాక్షి):**
గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (GLS JAC) జిల్లా ప్రధాన కార్యదర్శిగా ధరావత్ సురేష్ నాయక్ ను ఎన్నుకున్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో కొత్తగూడెం క్లబ్ యందు లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో టేకులపల్లి మండలానికి చెందిన ధరావత్ సురేష్ నాయక్ సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతూ జిల్లాలో గిరిజన సమస్యల పట్ల చురుకైన పాత్ర పోషించడంతో రాష్ట్ర నాయకత్వం గుర్తించి గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశ%శీ%లో జాక్ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ చేతుల మీదుగా సురేష్ నాయక్ నియామక పత్రాల ను అందజేశారు.జాక్ నాయకులు, సభ్యులు, వివిధ లంబాడి సంఘాల ప్రతినిధులు ఈ సందర్భంలో సురేష్ నాయక్ కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో లంబాడి సమాజాభివృద్ధి కోసం కమిటీ కార్యాచరణను మరింత బలోపేతం చేసేందుకు నూతన ప్రధాన కార్యదర్శిగా కృషి చేస్తానని సమావేశంలో తెలిపారు.తనపై నమ్మక ముతో ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తా నని బంజా రాజాతి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ సమస్య పరిష్కారం అయ్యే దిశగా ఉద్యమా లను నిర్వహిస్తామని అన్నారు. ప్రధాన కార్యదర్శిగా నియమించిన చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ కి అదేవిధంగా కమిటి సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను నిలిపివేయాలి

**మధిర, నవంబర్ 22 (జనంసాక్షి):**
మధిర స్థానిక వ్యవసాయ మార్కెట్ ఎదుట కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు కార్మిక వ్యతిరేక చట్టాలు అమలును వ్యతిరేకిస్తూ తెలంగాణ రైతు సంఘం సిఐటియు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి రైతుల కార్మికుల హక్కులను హరిస్తూ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ సాధారణ ప్రజల యొక్క ఆర్థిక పరిస్థితులను రోజురోజుకు దిగజారుస్తూ కార్మిక వర్గానికి అండగా ఉండే కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి కార్మికులను యజమానులు దగ్గర హక్కుల కోసం బిక్షం ఎత్తుకునేలా కుట్ర జరుగుతోందని అన్నారు. కార్మిక వర్గం రైతాంగం వ్యవసాయ కూలీలు సంఘటితంగా పోరాడి తమ హక్కులు పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం నరసింహారావు మాట్లాడుతూ పేద ప్రజలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న చట్టాలను వెంటనే రద్దు చేసి కార్మిక వర్గానికి రైతాంగానికి హక్కులు కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ కార్యదర్శి పాపినేని రామ నరసయ్య జిల్లా ఉపాధ్యక్షులు తేలపోలు రాధాకృష్ణ సంఘ నాయకులు మంద సైదులు రైతు సంఘం మండల కార్యదర్శి మందడపు ఉపేంద్ర రావు సిఐటియు జిల్లా నాయకులు పడకండి మురళి కన్వీనర్ అన్నం వెంకయ్య నామాల శ్రీను నాయుడు శ్రీరాములు బాజినేని వెంకట నరసయ్య పెంటి వెంకట్రావు మరియు కార్మిక సంఘా రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు నూతన కమిటీ ఎన్నిక

### ఖమ్మం జిల్లా అధ్యక్షుడుగా మస్తాన్, ప్రధాన కార్యదర్శిగా భాను



**ఖమ్మం, (జనంసాక్షి):**
పిడిఎస్ యు ఖమ్మం జిల్లా 23వ మహాసభలు విజయవంతంగా ముగిశాయి. జిల్లావ్యాప్తంగా వివిధ మండలాల నుండి వందమంది ఎంపికైన వివిధ మండలాల ప్రతినిధులు మహాసభలో పాల్గొన్నారు. విద్యారంగ సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను నిర్దేశించుకున్నారు. గత మూడు సంవత్సరాల ఉద్యమాన్ని సమీక్షించి నూతన ఉద్యమ నిర్మాణ కర్తవ్యాలను ప్రతినిధులు ఎంచుకున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా నూతన కమిటీని ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా జి మస్తాన్, ప్రధాన కార్యదర్శి గా కే. భాను ఉపాధ్యక్షులుగా ఎస్ గాంధీ, ఈశ్వరి, జిల్లా సహాయ కార్యదర్శులుగా వెంకటేష్, అజయ్ కోశాధికారిగా రాము తో పాటు 19 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారనీ జాతీయ నాయకులు పి.మహేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. నాగ రాజు తెలిపారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మస్తాన్, భాను లు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు యూనివర్సిటీని కేటాయించాలని, నిర్మాణంలో ఉన్న జేఎన్టీయూ కాలేజీని పూర్తి చేసి తక్షణమే విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో విద్యార్థులకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలన్నింటినీ విడుదల చేయడానికి తక్షణమే ప్రణాళిక విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, మెస్ చార్జీలను పెంచాలని, హాస్టళ్లకు పక్క భవనాల నిర్మించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో బలమైన విద్యార్థి సంఘంగా తయారు చేస్తామన్నారు.

## డిపో రోడ్ ప్యాచ్ వర్క్ పూర్తి చేయాలి



**ఖమ్మం, (జనంసాక్షి):**
ఖమ్మం నగరంలో ప్రధానమైన బస్సు డిపో రోడ్ అసంపూర్తి పనులు ఫలితంగా పెద్ద ఎత్తున దుమ్ము ధూళి తో టూ వీలర్ చోదకులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు అని, వెంటనే పనులు పూర్తి చేయకపోతే రోడ్ పై బైఠాయించి నిరసన కార్యక్రమం చేపడతామని సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ అధికారులను హెచ్చరించారు. శనివారం ఖమ్మం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రద్దీగా ఉండే డిపో రోడ్ వెడల్పు చేయకుండానే కాంట్రాక్టర్ లాభాలు కోసం డివైడర్ లు కట్టడం ఫలితంగా రోడ్ పై బాగా ట్రాఫిక్ జామ్ తో ప్రజలు ఇబ్బంది పడ్డారు అని తెలిపారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం మరింత విచిత్రంగా పనులు ప్రారంభించి డివైడర్ లు తీయడం పేరుతో మరోసారి కాంట్రాక్టర్ లాభాలు కోసం నిధులు కేటాయించి అసంపూర్ణంగా రోడ్ పనులు చేయడంతో దుమ్ము ధూళి వచ్చి టూ వీలర్ చోదకులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు అని విమర్శించారు. కేవలం డివైడర్ లు తీసి సింపుల్ గా ప్యాచ్ వర్క్ తో పనులు పూర్తి చేయవచ్చు అని కానీ డివైడర్ లు తొలగింపు పేరుతో నిధులు విడుదల చేశారు అని ఆరోపించారు. సదరు కాంట్రాక్టర్ రోడ్ మధ్యలో ప్యాచ్ వర్క్ చేయకుండా అసంపూర్తిగా రోడ్ పనులు వదిలివేయడంతో దుమ్ము బాగా పెరిగి ప్రజలు, టూ వీలర్ వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు అని విమర్శించారు. ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్, మేయర్ ఒకసారి టూ వీలర్ పై డిపో రోడ్ తిరిగితే వారికి ప్రజలు ఇబ్బందులు తెలుస్తాయి అని వై విక్రమ్ సూచించారు. వెంటనే పనులు పూర్తి చేయకపోతే డిపో రోడ్ పై బైఠాయించి రాస్తారోకో చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు టి విష్ణు, జె వెంకన్న బాబు, మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణిలో ఘనంగా 77వ రైజింగ్ ఎన్‌సీసీ డే



**ఖమ్మం, (జనం సాక్షి):**
త్రివేణి పాఠశాలలో ఎన్ సీ సీ 77వ రైసింగ్ డే ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా 11 (%) దీ.సీ. ఎన్ సీ సీఆఫీసర్స్, కమాండింగ్ ఆఫీసర్ కర్నల్ SK భద్ర మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నవీన్ యాదవ్ గారు హాజరయ్యారు.ఈ సందర్భంగా త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ జాతీయ కేడెట్ కార్ప్స్ (ఎన్ సీ సీ) రైజింగ్ డే ప్రతి సంవత్సరం నవంబర్ 23న జరుపుకుంటారు. ఇది ఎన్ సీ సీసంస్థ స్థాపనను సూచిస్తుంది. ఈ రోజున, క్యాడెట్లు క్రమశిక్షణ, నాయకత్వం మరియు దేశభక్తి విలువలను పెంపొందించే తమ నిబద్ధతను పునరుద్ఘాటించుకుంటారు అని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ యువతలో క్రమశిక్షణ, నాయకత్వం, మరియు దేశభక్తిని పెంపొందించాలనే లక్ష్యంతో ఎన్ సీ సీ ఏర్పడినందున దీనిని జరుపుకుంటారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ సీ సీ సీనియర్ స్టూడెంట్స్ కు ర్యాంక్ సెరమనీ నిర్వహించడం జరిగింది. తదనంతరం విద్యార్థిని విద్యార్థులు పాటలు మరియు డాన్సులతో అలరించారు. ఈ కార్యక్రమానికి త్రివేణి పాఠశాల సిఆర్ఓ మురళి కృష్ణ గారు వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ గారు మరియు ఎన్ సీ సీ థర్డ్ ఆఫీసర్ ఏఎన్ం శ్యామ్ సింగ్ గారు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి పథకం నిరుపేదలకు వరం

### కమతం జగదీష్ రెడ్డి

**గుర్రంపోడు నవంబర్ 22 (జనంసాక్షి)**
సీఎం సహాయనిధి పథకం నిరుపేదలకు వరమని నాగార్జునసాగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కమతం జగదీశ్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 39,500 చెక్కును శనివారం గుర్రంపోడు మండలం వద్దిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన వద్దిరెడ్డి పారిజాత లక్ష్మారెడ్డికి అందజేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అండగా ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కూన్ రెడ్డి లక్ష్మారెడ్డి,మేకల కోటిరెడ్డి,మేకల సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ జిల్లా కోశాధికారిగా తాళ్ల నరేందర్ రెడ్డి



**నేరేడుచర్ల (జనంసాక్షి)**
గతంలో నేరేడుచర్ల టౌన్ కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా పనిచేసిన తాళ్ల నరేందర్ రెడ్డి సూర్యాపేట జిల్లా ట్రెజరర్ గా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా మీద నమ్మకంతో జిల్లా కోశాధికారిగా బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు చల్లా శ్రీలత రెడ్డి,రాష్ట్ర నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.నా మీద నమ్మకముతో నాకు ఇచ్చిన ఈ అవకాశం,ఈ నమ్మకం వృథా కాకుండా నా విధులను నిబద్ధతతో, నిజాయితీతో, శ్రద్ధతో నిర్వర్తించేందుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాను.పార్టీ అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని అన్నారు.

## పీఎం శ్రీ పాఠశాలలు, ప్రీ ప్రైమరీ విద్యను
# అంగన్వాడీలకే అప్పజెప్పాలి

**ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం 18,000/- వేతనం చెల్లించాలి**

**అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బూరుగు స్వప్న డిమాండ్**



**భువనగిరి, నవంబర్ 22(జనంసాక్షి)**
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పీఎం శ్రీ విద్య, ప్రీ ప్రైమరీ పాఠశాలలను అంగన్వాడీలకే అప్పుజెప్పాలని, ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 18 వేల రూపాయలు వేతనం చెల్లించాలని అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బూరుగు స్వప్న డిమాండ్ చేశారు. భువనగిరి సిఐటియు కార్యాలయంలో జరిగిన అంగన్వాడీ యూనియన్ నాలుగవ జిల్లా మహాసభలో స్వప్న పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడి వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం పీఎం శ్రీవిద్యను, ప్రీ ప్రైమరీ పాఠశాలలను అంగన్వాడి సెంటర్స్ లో నిర్వహించకుండా ప్రభుత్వ పాఠశాలలకు అప్పుజెప్పిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 18 వేల రూపాయలు చెల్లించకుండా అంగన్వాడీల పట్ల కర్కషంగా వ్యవహరిస్తూ పోలీసు నిర్బంధాన్ని ప్రయోగిస్తూ ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న టీచర్, హెల్పర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల పట్ల అధికారులు, రాజకీయ నాయకుల వేధింపులు ఆపాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ కు రూల్స్ రూపొందించి అమలు కోసం ప్రయత్నిస్తుందని, ఈ కోడ్స్ వల్ల కార్మికులకు మరింత పని భారం పెరగనున్నదని, కార్పొరేట్ శక్తులు యదేచ్ఛగా శ్రమ దోపిడీ చేసుకునేందుకు కావలసిన అవకాశాలను ఇచ్చిందన్నారు. ఈ కోడ్స్ ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఇట్టి మహాసభలకు బూరుగు స్వప్న, కళ్యాణి, సత్యలక్ష్మి అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా జిల్లా ప్రధాన కార్యదర్శి చిలువేరు రమాకుమారి గత మూడు సంవత్సరాలుగా జిల్లాలో అంగన్వాడీలు చేసిన ఉద్యమాలను వివరించి భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశించడమైనది. సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కల్లూరి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పాండు, మాయ కృష్ణ లు పాల్గొని మాట్లాడారు. అనంతరం 17 మందితో ఆఫీస్ బేరర్స్ 37 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా మహాసభ ఎన్నుకున్నది. నూతన కమిటీ జిల్లా అధ్యక్షులుగా బూరుగు స్వప్న, ప్రధాన కార్యదర్శిగా చిలువేరు రమాకుమారి, కోశాధికారిగా జ్యోతిలను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. ఈ కార్యక్రమంలో గంగుల రమ, సరిత, పద్మబాయి, వసంత, లక్ష్మి, జంగమ్మ, శ్యామల, అనిత, భాగ్య, నాగమణి, భువనేశ్వరి, పద్మ, మంజుల, సునీత, రాధిక, ధనమ్మ, శోభ, భాగ్యలక్ష్మి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలీల అభివృద్ధి కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

**ఘనంగా పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం : దేవరకొండ ఎమ్మెల్యే**



**దేవరకొండ,నవంబర్ 22 (జనంసాక్షి)**
దేవరకొండ పట్టణంలో అత్యధిక జనాభా కలిగిన పద్మశాలి సమాజం ఐక్యంగా ఉండాలని. ఐక్యత ఉన్న చోట అభివృద్ధి సహజసిద్ధమని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. పట్టణంలోని సాయిరమ్య ఫంక్షన్ హాల్లో శనివారం పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా వారు పాల్గొన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రముఖ గాంధేయవాది, తెలంగాణ స్వాప్నికుడు స్వర్గీయ కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఇటీవల శ్రీశైలం దేవస్థాన బోర్డు మెంబర్గా నియమితులైన చిలువేరు కాశీనాథ్ ని ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పద్మశాలీల అభ్యర్థనలకు అనుగుణంగా అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పద్మశాలి సంఘం తరుపున భవిష్యత్తులో మరిన్ని సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహించాలని, అర్హత కలిగిన నిరుపేద పద్మశాలి కుటుంబాలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, శిరందాసు లక్ష్మమ్మ కృష్ణయ్య, మాజీ సర్పంచ్ పున్న వెంకటేష్, పద్మశాలి జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి, జాతీయ మహిళా అధ్యక్షులు వనం దుశ్యంతల, రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుంతక రూప, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి పగిడిమర్రి నాగరాజు, కోశాధికారి గాజుల వినయ్, ఇడెం రవి, చేరిపల్లి బాలరాజు, గుర్రం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాస రచన పోటీలో ప్రతిభ చూపిన విద్యార్థులు..




**కోదాడ (జనంసాక్షి):**
దేశ వ్యాప్తంగా టాటా కంపెనీ వారు టాటా బిల్డ్ ఇండియా పేరు మీద సూర్యాపేట జిల్లాలో పాఠశాల స్థాయిలో వ్యాస రచన పోటీలను తేజ విద్యాలయలో నిర్వహించడం జరిగింది. స్వీయ ఆధారిత భారతదేశాన్ని నిర్మించడానికి నేను చేసే ఐదు పనులుఅనే అంశంపై 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు ఈ పోటీ నిర్వహించారు. 6 నుంచి 8 వ తరగతి వరకు జూనియర్ విభాగం, 9 మరియు 10 తరగతులు సీనియర్ విభాగంగా వ్యాసరచన పోటీలు జరిగాయి. మొత్తం 220 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. తేజ విద్యాలయ కోదాడ విద్యార్థులు ఈ పోటీలో ప్రతిభ చూపి ఆరుగురు బహుమతులను గెల్చుకున్నారు. జూనియర్ విభాగంలో ధరావత్ నిత్య శ్రీ , ఊట్కూరు గ్రీష్మ , మామిడి శ్రీపాద వల్లభ, సీనియర్ విభాగంలో రామినేని శ్రీమహ, యర్రం శెట్టి శ్రేష్ఠ, షేక్ అఫ్నాన్ లు బహుమతులు సాధించారు. వ్యాస రచన పోటీలో ప్రతిభ చూపి బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను తేజ విద్యాలయ ప్రిన్సిపల్ ఉస్తేల రమాదేవి అభినందించారు.

# లేబర్ కోడ్ ల అమలుకు ఇచ్చిన నోటిఫికేషన్ ను వెంటనే ఉపసంహరించుకోవాలి

**సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కల్లూరి మల్లేశం డిమాండ్**



**భువనగిరి, నవంబర్ 22 (జనంసాక్షి)**
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల అమలు కోసం విడుదల చేసిన నోటిఫికేషన్ ను ఉపసంహరించుకోవాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కల్లూరి మల్లేశం లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రం ప్రిన్స్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వం నిన్న తీసుకొచ్చిన నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి , నోటిఫికేషన్ కాపీలను దద్దం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యానికి పూర్వం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కార్పొరేట్ యజమాన్యాలకు మేలు చేసి నాలుగు లేబర్ కోడులను నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని వాటి అమలు కోసం నోటిఫికేషన్ విడుదల చేసిందని వెంటనే నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో అనేక ప్రభుత్వ రంగ సంస్థలు లక్షలాదిమందికి ఉద్యోగ ఉపాధి కల్పించి దేశ సంపదను సృష్టించిన ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా తన మిత్రులైన అంబానీ అదానీలకి నరేంద్ర మోడీ ప్రభుత్వం కట్టబెడుతుందని విమర్శించారు. ఇన్సూరెన్స్, టెలికం ,బ్యాంకు రంగాలలో సైతం విస్తృత ప్రవేట్ పెట్టుబడులకు అవకాశం ఇచ్చి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నాడని విమర్శించారు . ప్రభుత్వ రంగ సంస్థలను ఒక వైపు ప్రైవేటుపరం చేస్తూ కార్మికుల మేలుకోసమే లేబర్ కోడ్ లని నమ్మబలుకుతున్నాడని ఇది ముమ్మాటికి కార్మికులను ఆధునిక బానిసలుగా తయారుచేసే విధానం అని విమర్శించారు. కార్పొరేట్ ప్రయోజనాల కోసం కార్మికుల శ్రమ గంటలను పెంచుతూ యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కును ,సమ్మె చేసే హక్కును ప్రశ్నార్థకం చేస్తూ ఇలా అనేక అంశాలను యజమాన్యాల అనుకూలంగా పొందుపరిచి కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే విధంగా లేబర్ కోట్లు తీసుకొచ్చాడని ఈ సమస్త కార్మికులకు నష్టం చేసే విధంగా లేబర్ కోడ్ లు ఉన్నాయని వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు . యావత్ కార్మిక లోకం లేబర్ కార్డు వ్యతిరేకంగా భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పాండు,మాయ కృష్ణ జిల్లా సహాయ కార్యదర్శి సిలువేరు రమాకుమారి, జిల్లా కమిటీ సభ్యురాలు బూరుగు స్వప్న సిఐటియు జిల్లా నాయకురాలు గంగుల రమ, కళ్యాణి, పద్మబాయి, జ్యోతి, శ్యామల, సునీత, శారద, సరిత తదితరులు పాల్గొన్నారు



# సీతారామ ప్రాజెక్టు నీళ్లను భద్రాద్రి జిల్లాలో ప్రతి ఎకరాకు అందించాలి

○ గిరిజన జనాభా దామాషా ప్రతిపాదికన గిరిజనులకు రిజర్వేషన్లు అమలు చేయాలి

○ తెలంగాణలో లంబాడీలు ఎస్టీ జాబితాలో చేర్చబడలేదు. తెల్చబద్దారు..

○ జీవో నెంబర్.3 స్థానంలో కొత్త జీవో ను తీసుకువచ్చి ఏజెన్సీ ఏజెన్సీలో 100% ఉద్యోగాలు గిరిజనులతోనే భర్తీ చేయాలి

○ జిల్లా కేంద్రంలో క్యాన్సర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి: జి ఎల్ ఎస్ జేఏసీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్



**టేకులపల్లి, నవంబర్ 22(జనంసాక్షి):** సీతారామ ప్రాజెక్టు నీళ్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతి ఎకరాకు అందించాలని జి ఎల్ ఎస్ జేఏసీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం భద్రాద్రి జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో భట్టు జుంకీలాల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన గిరిజన లంబాడి సంఘాల జాక్ ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. భద్రాద్రి జిల్లాలో 80 శాతం గిరిజన జనాభా ఉంటె జీవో 33 ప్రకారం 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని, జనాభా దామాషా ప్రకారం గిరిజనులకు 80 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. మన దేశంలో రాజ్యాంగం అమలు కాకముందు నుండి లంబాడీలు ఎస్టీలుగా గుర్తించబడి ఉన్నారనీ,స్వాతంత్ర్యం అనంతరం కూడా షెడ్యూల్ తెగలుగానే గుర్తించబడి ఉన్నారు.తెలంగాణలో లంబాడీలు ఎస్టీ జాబితాలో చేర్చబడలేదని చేర్చబద్దారని గుర్తు చేశారు.ఏజెన్సీ గిరిజనులకు ప్రాణవాయువైన జీవో నెంబర్.3 స్థానంలో కొత్త జీవో ను తీసుకువచ్చి ఏజెన్సీలో 100% ఉద్యోగాలు గిరిజనులతోనే భర్తీ చేయాలనీ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని అతి పెద్ద పారిశ్రామిక ప్రాంతం కావడం వల్ల స్థానిక ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారని, గిరిజన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో క్యాన్సర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలనీ పేర్కొన్నారు.గోదావరి పరివాహక ప్రాంతమైన భద్రాద్రి జిల్లాకు సీతారామ ప్రాజెక్టు నీళ్లు అందించకపోవడం దారుణమని తెలుపుతూ సీతారామ ప్రాజెక్ట్ నీళ్లను భద్రాద్రి జిల్లాలోని ప్రతి ఎకరాకు అందించాలనీ కోరారు.అనంతరం పూర్తిస్థాయి జాక్ కమిటీని సమావేశంలో ప్రకటించారు.గౌరవ అధ్యక్షులు బోడా లాలునాయక్, జనరల్ సెక్రెటరీ న్యాయవాది బానోత్ రమేష్ నాయక్, వైస్ చైర్మన్ లుగా లావుడియా ప్రసాద్ నాయక్,గుగులోత్ రాజేష్,లాకావత్ వెంకటేశ్వర్లు, గుగులోతు శ్రీనివాస్ నాయక్, భూక్య వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శులుగా హలవత్ రామారావు, గుగులోత్ దేవీలాల్,మూడ్ బాలాజీ నాయక్, ధరావత్ సురేష్ నాయక్,బర్మావత్ హరి నాయక్, లావూరి శ్రీనివాస్ నాయక్, మాళోత్ శివ నాయక్, బానోత్ దుర్గా ప్రసాద్ నాయక్,నూనావత్ రాంబాబు నాయక్, పాడియా నాగేశ్వరరావు అధికార ప్రతినిధులుగా బట్టు జుంకీలాల్ నాయక్,వాంకుడోత్ హతీ రామ్ నాయక్, రవి రాథోడ్,కోశాధికారిగా భూక్య మంగీలాల్ నాయక్ భూక్య,సంయుక్త కోశాధి కారిగా తేజావత్ రవి నాయక్,లీగల్ అడ్వైజర్లుగాధరావత్ రాధాకృష్ణ, లావుడియా రమేష్ నాయక్,సంయుక్త కార్యదర్శులుగా భూక్య శీను,గుగులోత్ మోహన్ నాయక్, బానోత్ శ్రీనివాస్,బానోత్ సేవ్య, బానోత్ కిషన్, మలోత్ బాలు, వాంకుడోత్ రమేష్ బాబు, లావుడియా వెంకటేశ్,ఆర్గనైజింగ్ సెక్రటరీగాఇస్లావత్ వీరన్న ,జర్పుల లచ్చు నాయక్,బాదావత్ శ్రీనివాస్, లావుడియా పూర్ణ నాయక్, బానోత్ సక్రూ బానోత్ రాజ్ కుమార్, జాటోత్ రాంసింగ్, అజ్మీర సురేష్, భూక్యా లాలూ,ప్రచార కార్యదర్శులుగా బానోత్ పూర్ణ నాయక్, ధరవాత్ నాగరాజు, బానోత్ నాగరాజు,బానోత్ నరేష్,ఈసీ మెంబర్ లుగా ఇస్లావత్ రంగా,గుగులోతు నీవర్ణ, ధనరాజ్తదితర జాక్ నాయకులు జేఏసీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా నియమితులైన వారు మాట్లాడుతూ జాక్ నియమ నిబంధనలకు లోబడి జాతి ఔన్నత్యం కోసం పాటు పడతామని అన్నారు.



## అమ్మానాన్న అనాథాశ్రమంలో అన్నదానం



**చౌటుప్పల్ నవంబర్ 22 (జనంసాక్షి):**మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు-అరుణ గౌడ్ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పట్టణ కేంద్రంలోని అమ్మానాన్న అనాథాశ్రమంలో శనివారం ఘనంగా నిర్వహించారు. 14వ వార్డు మాజీ కౌన్సిలర్ సందగళ్ళ విజయ సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో అనాథాశ్రమంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజాసేవలో రాజు గౌడ్ ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ , ఏఎంసీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ పట్టణ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కామిశెట్టి భాస్కర్, పాశం సంజయ్ బాబు, దాచపెల్లి ప్రకాష్, మొగుదాల రమేష్ గౌడ్, బత్తుల విప్లవ్ గౌడ్, మరగొని శేఖర్‌గౌడ్, సుర్వీ మహేష్ గౌడ్, పబ్బు శ్రీకాంత్, మలిగే మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## షేక్ అబ్దుల్లా పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



**వేములపల్లి నవంబర్ 22 (జనంసాక్షి):** మిర్యాలగూడ పట్టణంలోని 31 వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ షేక్ చాంద్ పాషా తండ్రి అయిన షేక్ అబ్దుల్లా శనివారం ఉదయం మృతి చెందడం జరిగింది.స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు బంగారుగడ్డ కు చేరుకొనిఅబ్దుల్లాపార్థివదేహాన్ని సందర్శించి మృతదేహం పై పూలమాలలో వేసి వాళ్ళనిపించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు చింత రెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎండి మగ్దూం పాషా, ఎండి మాజీద్, పూనాటి లక్ష్మీనారాయణ, ఎండి. షోయబ్, మాలావత్ రవీందర్ నాయక్, ధనావత్ వెంకటేశ్వర్లు, నాంపల్లి ఏసు, నాయక్ ది లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆత్మవిశ్వాసం ఆత్మగౌరవం నిలబడేలా ఇందిరమ్మ చీరలు

○కోటి మంది మహిళలని కోటీశ్వరులను చేయడమే ఈ ప్రజా ప్రభుత్వం లక్ష్యం

○మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి




**మర్రిగూడ, నవంబర్ 22 (జనం సాక్షి)** మహిళల ఆత్మవిశ్వాసం ఆత్మగౌరవం నిలబడేలా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు.మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.మహిళల ఆత్మవిశ్వాసం ఆత్మగౌరవం నిలబడేలా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని,కోటి మంది మహిళలని కోటీశ్వరులను చేయడమే ఈ ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు..గత ప్రభుత్వం చేస్తున్న అప్పులు తీరుస్తూనే మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నామని లక్షల కోట్ల అప్పులు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబం దోచుకుంది అందుకే ఇప్పుడు ఈ పరిస్థితి దాపురించిందన్నారు.మహిళలకు ఇచ్చిన మాట తప్పారని కేటీఆర్ హరీష్ రావు అంటున్నారని, మాట తప్పడానికి కారణం ఎవరు ఈ రాష్ట్రం అప్పుల పాలవడానికి కారణం ఎవరు మొదట మీరు చెప్పండని ప్రశ్నించారు..రిటైర్మెంట్ అయిన ఉద్యోగస్తులకు ఇవ్వాల్సిన బకాయిలు, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు మీరు అధికారం లో ఉన్నప్పుడు చేసిన పాపాలకు ఈరోజు మేము అనుభవిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్ర మొత్తం మీద చిన్నచిన్న కాంట్రాక్టర్లు ఇవ్వాల్సిన బిల్లుల అప్పులు 40 వేల కోట్లని, వీళ్ళు చేసిన అప్పులకు ప్రస్తుతం కాంట్రాక్టర్లకు బిల్లులు రాలేని పరిస్థితి నెలకొందన్నారు..కెసిఆర్ టిఆర్ఎస్ వాళ్ళు చేసిన లూటి, మోసాలు, అవినీతి అధికార దుర్వినియోగం వల్ల ఈరోజు మనం బాధపడుతున్నప్పటికీ మహిళలు ఎవరు అధైర్య పడవద్దన్నారు.రాబోయే రోజుల్లో మహిళలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని గతంలో ఉన్న ప్రభుత్వమ్ వంద రూపాయల చీరలు ఇచ్చిందని ఇప్పుడు మహిళలు ఆత్మగౌరవంతో తలెత్తుకుని సంతోషంగా ఉండాలని ఎనిమిది వందల రూపాయల విలువ గల చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుమ్మం శ్రీనివాస్ రెడ్డి ,చండూర్ ఆర్డీవో శ్రీదేవి, ఎంపీడీవో యుగంధర్ రెడ్డి , ఇంచార్జ్ ఎమ్మార్వో నరేష్,మహిళా సంఘాల గ్రూపు లీడర్లు పాల్గొన్నారు.



# రామరాజ్యం పేరుతో బిజేపి రాక్షస పాలన..

- ◆ మతం పేరుతో ప్రజల మధ్య విభజన రేఖ ◆ పోలవరంతో భద్రాద్రి ఉనికికే ప్రమాదం
- ◆ ఆ ఐదు పంచాయితీలను తెలంగాణలో కలపాలని ◆ ఆపరేషన్ కగార్ ఓ పచ్చి బూటకం
- ◆ఎన్కౌంటర్లపై న్యాయవిచారణ చేయాలి - శతవసంత ముగింపు సభను జయప్రథం చేద్దాం
- ◆ చాడా, తక్కెళ్లపల్లి, బాలనర్సింహా, కలివేన, నెల్లికంటి, సాబీర్ పాషా ◆ భద్రాచలంలో ముగిసిన ప్రచారజాత









**భద్రాచలం నవంబర్ 22 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం రామరాజ్యం పేరుతో బిజేపి దేశంలో రాక్షస పాలన సాగిస్తూ మతం పేరుతో ప్రజల మధ్య విభజన రేఖను గీసి కాషాయం పార్టీ పైశాచిక అనందాన్ని పొందుతోందని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ శాసనసభ్యులు చాడా వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సిపిఐ శతవసంత ఉత్సవాలను పురస్కరించుకుని ఆదిలాబాద్ జిల్లా జోడేఘాట్లో కోమరం భీమ్ విగ్రహానికి పూల మాల వేసిన అనంతరం ప్రారంభమైన ప్రచార జాత 12 జిల్లాల మీదుగా 35 నియోజకవర్గాల పరిధిలో కొనసాగి శనివారం భద్రాచలంలో ముగిసింది. ప్రచారజాత బృంధం భద్రాచలం గోదావరి బ్రిడ్జీ సమీపానికి రాగానే సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికి పూల మాలలు వేశారు. అనంతరం పట్టణ పురవీధుల్లో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ సాగింది. అంబేద్కర్ విగ్రహంతో పాటు విప్లవ వీరుల విగ్రహాలకు పూల మాలలు వేసి నాయకులు జోహార్లు అర్పించారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లె నర్సింహా ఆటా పాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇందులో భాగంగా స్థానిక అంబేద్కర్ సెంటర్లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన జాతా ముగింపు సభలో చాడా, తక్కెళ్లపల్లి మాట్లాడారు. కేంద్రంలోని మోడి సర్కార్ కులాలు, మతాల పేరుతో దేశంలో గందరగోళ వాతావరణాన్ని సృష్టిస్తోందని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని అమలు వర్చాల్సిన పాలకులు హిందుత్వ ఎజెండాను ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయోధ్యలో కోట్లాది రూపాయలు వెచ్చించి రామమందిరాన్ని నిర్మించిన నరేంద్రమోడి ప్రభుత్వం భద్రాచలం రామాలయాన్ని విస్మరించారన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే భద్రాచలం రామాలయం నీటిలో మునిగిపోయే ప్రమాదం ఉందని నీటిపారుదల నిపుణులు చెబుతున్నారని, ఈ విషయంపై దృష్టి సారించకునండా చోద్యం చూడటం సరైంది కాదని హితవు పలికారు. అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సమయంలో ఏపిలో కలిపిన ఐదు గ్రామపంచాయితీలను తెలంగాణలో విలీనం చేయాలని, గోదావరి కరకట్టలను పటిష్ట పరిచి వరద భారి నుండి ఈ ప్రాంత ప్రజలను రక్షించాలని అన్నారు. ప్రశ్నించే వారిని నిర్భందిస్తూ, వారి గొంతులను నొక్కే ప్రయత్నం పాలకులు పూనుకోవడం సిగ్గుమాలిన చర్య అన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు కలివేన శంకర్, ఎం బాలనర్సింహా మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ ఓ పచ్చి బూటకం అని, ఎన్ కౌంటర్ల పేరుతో మావోయిస్టులను పట్టుకుని చిత్రహింసలకు గురిచేసి హతమారుస్తున్నారన్నారు. ఈ ఎన్ కౌంటర్లపై సుప్రీం కోర్టు సుమోటోగా తీసుకుని న్యాయవిచారణ జరపాలని డిమాండ్ చేశారు. కమ్యూనిజాన్ని హత్యలు, నిర్భంధాలతో అడ్డుకోవడం ఎవరి తరం కాదని, అది అనునిత్యం ఉదయించే అరుణ వర్ణమన్నారు. మావోయిస్టులను చంపేందుకు డెడ్లైన్ పెట్టిన కేంద్రం వారితో శాంతి చర్చలకు ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. అడవుల్లో దాగున్న ఖనిజ సంపదను కారుచౌకగా కార్పోరేట్ శక్తులకు అంటగట్టేందుకు ఆపరేషన్ కగార్ను ఓ పావుగా వాడుకుని నరహత్యలకు పూనుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. అనంతరం ఎంఎల్సి నెల్లికంటి సత్యం, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా మాట్లాడుతూ భారతదేశ స్వతంత్రానికి ముందే ఆవిర్భవించిన సిపిఐ అంతరాలు లేని సమాజ స్థాపనే ధ్యేయంగా నాటి నుండి నేటి వరకు పోరాడుతూనే ఉందన్నారు. స్వదేశ కాంక్షను తొలుత ప్రజల్లో రగిలించింది సిపిఐ అని స్వతంత్ర సంగ్రామంలో ఎందరో ప్రాణ తర్పణం చేశారని చెప్పారు. ఈ వందేళ్ల ప్రస్థానంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్న సిపిఐ ప్రజాక్షేత్రంలో సబ్బండ వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం మరింత ఎరుపెక్కిన పోరాటాలు చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడుతుందని, మరో వందేళ్లయినా ఇదే స్పూర్తి కొనసాగుతుందన్నారు. సిపిఐ శతవసంత ఉత్సవాల ముగింపు సందర్భంగా ఉద్యమాల ఖిల్లా ఖమ్మం జిల్లా కేంద్రంలో డిసెంబర్ 26న ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ జరగబోతోందని, కనీవినీ ఎరుగని రీతిలో జరిగే ఈసభకు 45 దేశాల నుండి ప్రతినిధులు, దేశ విదేశాల నుండి కవులు, కళాకారులు, మేధావి వర్గ ప్రతినిధులు హాజరువుతున్నారని చెప్పారు. ఈ శతవసంత ఉత్సవ ముగింపు సభ విజయవంతానికి భారీ ఎత్తున ప్రజలను తరలించాలని, ఇందు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సాను భూతిపరులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి, నలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర, ఎసి నలీం, కమటం వెంకటేశ్వరరావు, చంద్రగిరి శ్రీనివాస్, వీశంశెట్టి పూర్ణ చంద్రరావు, కంచర్ల జమలయ్య, అడ్డగర్ల తాతాజీ, ఉప్పుశెట్టి రాహుల్, ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు వల్లె నర్సింహా, మారపాక అనీల్, కసిరెడ్డి మణికంఠా రెడ్డి, రెహమాన్, లక్ష్మీనారాయణ, జిల్లాలోని మండలాల కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు ప్రజా సంఘాల జిల్లా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ లో రాణిస్తున్న చిచ్చర పిడుగు

## అండర్ -14 క్రికెట్ జట్టుకు ఎంపిక కాబడిన రూపక్



**కోదాడ,( జనంసాక్షి):**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరుగనున్న 59వ రాష్ట్రస్థాయి అండర్%-%14 క్రికెట్ పోటీలకు కోదాడ క్రికెట్ అకాడమీ క్రీడాకారుడు బాణోతు రూపక్ ఎంపిక కావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా తరపున రాష్ట్రస్థాయి టోర్నమెంట్లో పాల్గొనే జట్టుకు రూపక్ ఎంపిక అయ్యాడు. ఇటీవల సూర్యాపేట, యాదాద్రి ,భువనగిరి మరియు నల్లగొండ జిల్లాల మధ్య నిర్వహించిన జిల్లా స్థాయి సెలక్షన్ మ్యాచ్‌లలో రూపక్ అసాధారణ ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు. కేవలం 20 బంతుల్లో 8 బౌండరీలతో 36 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచి జిల్లా జట్టు విజయం సాధించడంలో రూపక్ కీలక పాత్ర పోషించాడు. అతని బ్యాటింగ్ శైలి, ఆత్మవిశ్వాసం, మ్యాచ్ టెంపరమెంట్‌ను , సెలెక్టర్లు ప్రశంసించారు.

# వేములవాడ అర్బన్ మండల సర్పంచుల రిజర్వేషన్లు..

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నవంబర్ 22 (జనంసాక్షి).

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే వేములవాడ ఆర్డిఓ కార్యాలయంలో పలు పార్టీల ప్రతినిధులతో సందడిగా మారింది.వేములవాడ అర్బన్ మండలంలో సర్పంచులను రోటేషన్ పద్ధతిలో రిజర్వేషనుల వివరాలు...ఆరెపల్లి-జనరల్,సంకెపల్లి-బిసి జనరల్,రుద్రవరం-జనరల్ మహిళ,అనుపురం- ఎస్సీ మహిళ,కోడిముంజ-జనరల్,శబాష్ పల్లి-జనరల్,చింతలతాణ- ఎస్సీ జనరల్, మారుపాక- ఎస్సీజనరల్,గుర్రంవానిపల్లి-జనరల్ మహిళ ,చంద్రగిరి -బిసి మహిళ,ఫీర్లవంచ-జనరల్ మహిళగా కేటాయించారు. పలువురు ఆశావాహులు ఊహించిన విధంగా సర్పంచుల స్థానలు రాకపోవడంతో నిరాశ చెందారు.



# ఈనెల 25న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి జూనియర్ వాలీబాల్ సెలక్షన్స్

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**

ఈ నెల 25న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి జూనియర్ విభాగంలో బాల బాలికలకు వాలీబాల్ సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి ప్రకాష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 8వ తెలంగాణ జూనియర్ అంతర్ జిల్లాల రాష్ట్ర స్థాయి వాలీబాల్ ఛాంపియన్షిప్ కొరకు ఈ ఎంపికలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఈనెల 25న ఉదయం 9 గంటలకు జనన ధ్రువీకరణ పత్రంతో సెలక్షన్స్ కు హాజరు కావాలని పేర్కొన్నారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు 2008 జనవరి 1 తర్వాత జన్మించి ఉండాలని తెలిపారు. పాఠశాల విద్యార్థులు బోనఫైడ్ సర్టిఫికెట్, ఇంటర్ విద్యార్థులు టెన్త్ మెమోతో పాటు ఆధార్ కార్డ్ తప్పనిసరిగా తీసుకురావాలని అన్నారు. మరిన్ని వివరాలకు వాలీబాల్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులుచక్రహరి నాగరాజు సెల్ నెంబర్ 9848620226, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు సెల్ నెంబర్ 9494444870, జిల్లా సంయుక్త కార్యదర్శి మన్నెం సీతారాం రెడ్డి సెల్ నెంబర్ 9393044274 సంప్రదించవచ్చని తెలిపారు.



# పేదల ప్రజల గుండెచప్పుడు సిపిఐ..

◆ భారత గడ్డపై సిపిఐ కు వందఏళ్ళు..

◆ సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకట్రెడ్డి ◆ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా

**బూర్గంపహాడ్ నవంబర్ 22 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- పేద ప్రజల గుండె చప్పుడు సిపిఐ పార్టీ అని, భారత గడ్డపై సిపిఐ 100 ఏళ్ళు పూర్తి చేసుకున్న చరిత్ర ఒక సిపిఐ పార్టీకే సాధ్యమైన విషయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్కే సాబీర్ పాషాలు అన్నారు. భారత కమ్యూనిస్టు శతజయంతి ఉత్సవాలలో భాగంగా నవంబర్ 15 నుండి 25 వరకు తలపెట్టిన ప్రచారంలో భాగంగా శనివారం బూర్గంపహాడ్ మండలంలోని మోరంపల్లి బంజర్ కు చేరుకున్న బస్సు ప్రచార జాతకు సిపిఐ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా మోరంపల్లి బంజర్లో పార్టీ జెండాను సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం బస్సు ప్రచార జాతతో పాటు నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీగా సారపాక సెంటర్ కు చేరుకున్నారు. సారపాక సెంటర్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముువ్వ వెంకటేశ్వరరావు (లడ్డ) అధ్యక్షతన బస్సు ప్రచార జాతలో భాగంగా సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ కే సాబీర్ పాషాలు మాట్లాడుతూ భారతదేశ ప్రజలకు స్వతంత్రం కోసం, అనంతరం తెలంగాణ సాయుధ పోరాట వెట్టి చాకిరి విముక్తి కోసం బానిసత్వం నుండి భూస్వాములు రజాకర్ల నుండి ప్రజలను విముక్తి కల్పించి, పేద ప్రజలకు లక్షలాది ఎకరాల భూములను పంచిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, నిరంతరం ప్రజా పోరాటాల్లో నిమగ్నమైన భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ప్రచార జాతర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఖమ్మంలో డిసెంబర్ 26న 5లక్షల మందితో ముగింపు ఉత్సవాలలో పార్టీ శ్రేణులు శ్రేయోభిలాషులు అభిమానులు మేధావులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.



ఈసందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముువ్వా వెంకటేశ్వరరావు( లడ్డా) మాట్లాడుతూదేశంలో రాష్ట్రంలో మారుతున్న రాజకీయాల నేపథ్యంలో ఐదేళ్లు అధికారంలో లేకుంటే కానరకుండా పోయే పార్టీలు ప్రజల అధికారంలో ఉన్నప్పుడు కనీసం ప్రజలు అవసరాలను కూడా తీర్చలేని పార్టీల కన్నా ఈ రోజు వంట గ్యాస్ ధర పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగిన నిత్యవసరల ధరలు పెరిగిన ఎల్లప్పుడు కార్మిక వర్గానికి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసేది ఒక కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని గుర్తు చేశారు. మనకు అధికారం ఉన్న లేకున్నా ఈ దేశంలో ప్రజా సమస్యలపై కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజాక్షేత్రంలో ఈ భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీని అన్నారు. అనంతరం బైక్ ర్యాలీగా భద్రాచలం చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎలిసి నెల్లికంటి సత్యం, మహబూబాబాద్ పార్టీ జిల్లా కార్యదర్శి బి విజయసామిరెడ్డి, డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరపాక అనిల్ కుమార్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కాశిరెడ్డి మణికం ఠరెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మీ నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యా విశ్వనాథం, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సారెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు పేరాల శ్రీనివాసరావు, కమటం వెంకటేశ్వరరావు, వి మల్లికార్జున్, సిపిఐ మండల కార్యదర్శి సప్కం నాగేశ్వరరావు, అశ్వాపురం సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, నాయకులు అలవాల సీతారామిరెడ్డి, బర్ల వెంకటేశ్వర్లు, సిద్ధారపు సుబ్బారెడ్డి, ఎండి సాజిద్, పాండవుల బిక్షం, తోకల శ్రీను, మల్సూర్, సారెడ్డి గోవింద్, రాంబాబు, పేరం వెంకటేశ్వరరెడ్డి, వంకాయలపాటి నాగేశ్వరరావు, సోడే చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయండి

## రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు




**రామన్నపేట, నవంబర్ 22 (జనంసాక్షి):**
కల్లుగీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభ గీతన్నల రణభేరి సూర్యాపేట పట్టణంలో ఈనెల 28, 29, 30 తేదీలలో నిర్వహిస్తున్న సందర్భంగా రామన్నపేట మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు హాజరై కరపత్రం విడుదల చేసి మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్ళు గీత వృత్తి చేసే వారందరికి కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికల్లో ఇచ్చిన హామీలు నాలుగువేల పెన్షన్ ఇవ్వాలని అలాగే ఎక్స్గ్రేషియా 10 లక్షలకు పెంచి ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని, తాటి, ఈత చెట్ల పెంపకానికి ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి కేటాయించాలని, నీరా, తాటి, ఈత ఉత్పత్తులకు పరిశ్రమలు నెలకొల్పి తగిన నిధులు కేటాయించాలని, ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులరందరికీ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర రవీందర్, జిల్లా సహాయ కార్యదర్శి భావండ్లపల్లి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు కూనూరు మల్లేశం, మునికుంట్ల లెనిన్, మండల నాయకులు బాలగోని నరసింహ, భావండ్లపల్లి సత్యం, ఎర్ర శేకర్, బోయపల్లి శంకర్, బైరు రమేష్, కొత్త మల్లేష్, సుర్వి ఎల్లయ్య, గోపగోని ధర్మరాజు, ఎర్ర సత్తయ్య, బోయపల్లి వెంకటయ్య, బోయపల్లి చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# గడప గడపకు జన జాగరణ చేయాలి

చింతపల్లి, నవంబర్ 22 (జనం సాక్షి)
చింతపల్లి మండల కేంద్రంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రారంభించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న వందేళ్ళ సంఘ యాత్ర అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నవంబర్ 20 నుంచి ఇంటింటి జన జాగరణ కార్యక్రమలను చేయాలని జిల్లా ప్రచారక్ రిషివర్ధన్ అన్నారు … ఆయన మాట్లాడుతూ స్వయం సేవకులు సమాజంలోని ప్రతి హిందూ కుటుంబాన్ని కలిసి ఆర్ఎస్ఎస్ చేస్తున్న సేవా కార్యక్రమాలు వివరించడంతో పాటు శతాబ్ది లక్ష్యంగా సమాజంలో మార్పు కోసం పంచపరివర్తన అనే ఐదు కార్యక్రమాలైన పర్యావరణ పరిరక్షణ, సామాజిక సమరసత, పౌరవిధులు, కుటుంబ ప్రభోధన్, స్వదేశీ జీవన విధానం గూర్చి ప్రతి హిందువు కుటుంబానికి వివరించడంతో పాటు విటిని ఆచరించే విధంగా ప్రోత్సహించడం జరుగుతుంది . ఈ పంచ పరివర్తన ద్వారా సమాజంలో ఒక మంచి వాతావరణాన్ని తీసుకోరావడానికి సంఘం తన వంతు కృషి చేస్తుంది. ఈ సందర్భంగా సంఘం గత 100 సంవత్సరాల్లో చేసినటువంటి సేవా కార్యక్రమాలు, ధార్మిక కార్యక్రమాలు మొదలైన వాటిని వివరించే ఒక కరపత్రాన్ని పుస్తకాన్ని కూడా ప్రజలందరికి అందజేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచారక్ రిషివర్ధన్ జి, జిల్లా బౌద్ధిక్ ప్రముక్ కృష్ణారావు జి జిల్లా ఘోష్ ప్రముక్ బుజభల్ జి బొలుసాని సత్యనారాయణ,చేనమోని రాములు, సముద్రాల నగేష్ శివర్ల రమేష్, కుంభం శ్రీనివాస్ రెడ్డి,మోరా వెంకటరమణ , ఎర్ర వెంకటయ్య, గజ్జ అభినవ్ తదితరులు ఉన్నారు.

# అక్రమంగా ధాన్యమును మిల్లుకు తరలించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

## వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి

**రామన్నపేట, నవంబర్ 22 (జనంసాక్షి):**
అక్రమంగా ధాన్యమును మిల్లుకు తరలించిన వ్యక్తులపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో వారు విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం నాడు రామన్నపేట మండలంలోని తుమ్మలగూడెం పిఎసిఎస్ సెంటర్లోని ధాన్యాన్ని పిఎసిఎస్ సెంటర్ మార్కెట్ ఇన్చార్జిగా ఉన్న వ్యక్తిని స్థానిక బిఆర్ఎస్ నాయకులు మందడి విద్యాసాగర్ రెడ్డి బెదిరించి ధాన్యాన్ని సీరియల్ లేకుండా తరలించారు. మందడి సాగర్ రెడ్డి తనఇంటి దగ్గర ధాన్యం పోసుకొని బినామీ పేరు మీద ధాన్యాన్ని లారీ లోడ్ చేసి స్థానిక రైస్ మిల్లుకు పంపించడం జరిగింది. దీంతో స్థానిక రైతులు గుర్తించి సంబంధిత అధికారులకు మరియు పిఏ సిఎస్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత అధికారులు మరియు స్థానిక రైతులు పై బిఆర్ఎస్ నాయకులు మాకు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అండదండలు ఉన్నాయని బెదిరింపులకు పాల్పడుతూ గ్రామంలో కరెంటును కూడా బంద్ చేయించి ఇలాంటి అఘాయిత్యానికి పాల్పడడం జరిగిందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన మాదిరిగా చేస్తే ఇప్పుడు ఉన్న ప్రభుత్వం సహించదని అన్నారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, పున్న రమేష్, పున్న జగన్మోహన్,పూస బాలకిషన్, గోదాసు పృథ్వీరాజ్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రెహాన్, గుత్తా నర్సిరెడ్డి, మేడి రవి, పెద్దగోని వెంకటేశం,పిట్ట వెంకట్ రెడ్డి, రామిని రమేష్, బొడ్డు సురేందర్రావు, ఎండి జమీరుద్దీన్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# బాలల్లో వికాసానికి నేస్తం ఫౌండేషన్ కృషి ప్రశంస నీయం

◆పిల్లల్లోని ప్రతిభా పాటవాలకు బాలోత్సవ్ లు.. ◆బాలల తోనే దేశ భవిష్యత్తు.

◆బాలల్లో సర్వోతాభివృద్ధికి కృషి చేస్తా.. ◆ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

◆విద్యా రంగం లో, పీఆర్టీయూ యూనియన్‌లో బజ్జూరి నర్సిరెడ్డి పేరు చిరస్మరణీయం



**కోదాడ( జనం సాక్షి):** బాలల్లో వికాసానికి నేస్తం ఫౌండేషన్ చేస్తున్న కృషి అభి నందనీయం అని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. శనివారం కోదాడ పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు పిఆర్‌టియు నాయకుడు స్వర్గీయబజ్జూరి నర్సిరెడ్డి జ్ఞాపకార్థం నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలోత్సవ్ ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడారు. బాలోత్సవ్ లో నిర్వహించిన విద్యా సంబంధ కార్యక్రమా లతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలతో బాలల్లో నిగూఢంగా దాగి ఉన్న ప్రతిభాపాటవాలు వెలువడతాయన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఉపాధ్యాయుల విద్యారంగ సమస్యల పరిష్కారం తో పాటు బాలల వికాసానికి, బాలల హక్కుల రక్షణకు తన వంతు కృషి చేస్తానన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని బాలల తోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక కళాంగా రంగాల్లో రాణించి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు బజ్జూరి నర్సిరెడ్డి విద్యారంగంలో, పిఆర్టీయూ సంఘంలో చేసిన సేవలు చిరస్మం ˇణీయమని కొనియాడారు. బజ్జూరి కుటుంబం నర్సిరెడ్డి పేరుతో బాలల వికాసానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. నేస్తం ఫౌండేషన్ బాలల చైతన్య కార్యక్రమాలతో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలుస్తుంది అన్నారు. అనంతరం గత రెండు రోజులుగా పోటాపోటీగా జరుగుతున్న విద్యాసంబంధ, సాంస్కృతిక పోటీల్లో పాల్గొన్న పలు పాఠశాలల విజేతలకు బహుమతులు అందజేసారు. ఓటమి చెందిన విద్యార్థులు నిరుత్సాహపడకుండా మళ్లీ వచ్చే బాలోత్సవ లో విజేతలుగా నిలిచేందుకు కృషి చేయాలి అన్నారు. నేస్తం ఫౌండేషన్ అధ్యక్షులు పప్పుల వీరబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. పి ఆర్డీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ మాట్లాడుతూ బాలల ను ప్రోత్సహించే కార్యక్రమాలు విద్యారంగా అభివృద్ధికి ఎంతో దోహదపడతాయన్నారు. కాగా గత రెండు రోజులుగా జరుగుతున్న ఈ ఉత్సవాల్లో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల నుండి భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు క్విజ్ వ్యాసరచన, పాటల పోటీలు, ఉపన్యాస సాంప్రదాయ నృత్యాలు, చిత్ర లేఖనం, విచిత్ర వేషధారణ జానపద నృత్యాలు ఏకపాత్రాభినయం వంటి పోటీల్లో విద్యార్థులు పోటాపోటీగా పాల్గొన్నారు నేస్తం ఫౌండేషన్ అధ్యక్షులు పప్పుల వీరబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు వంగవీటి రామారావు, ఆడిట్ కమిటీ రాష్ట్ర చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావేల సీతారామయ్య ,మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకటరెడ్డి ఏమి ఓ సలీం షరీఫ్ పిఆర్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జితేందర్ రెడ్డి ,తీగల నరేష్ మాజీ ఎంఈఓ ఓరుగంటి రవి విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, నేస్తం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సాది లక్ష్మీనారాయణ పిఆర్టియు జిల్లా కార్యదర్శి కితా వెంకటేశ్వర్లు దాతలు బంజి బజ్జూరి భాస్కర్ రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం

## ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్




**వేములపల్లి నవంబర్ 22 (జనంసాక్షి)** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదప్రజలకు వరం లాంటిదని ఎమ్మెల్సీ, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. వేములపల్లి మండల కేంద్రానికి చెందిన పగడాల శ్రీను గత రెండేళ్ల క్రితం రోడ్డుప్రమాదంలోగాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందాడు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి కి ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకు న్నాడు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన అరవై వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారంమిర్యాలగూడ పట్టణం. లోని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ క్యాంపు కార్యాలయంలో పగడాల శ్రీనుకు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అందజేశారు. ఈకార్యక్రమంలో వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడుమాలికాంతారెడ్డి, మాజీ ఎంపీటీసీ గంజి శ్రీనివాస్,మాజీ వార్డు మెంబర్ బొంగర్ల గిరి, పుట్టల వీరయ్య,డి. సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులకు ఆర్థిక సహాయం

## అందించిన బుసిరెడ్డి పాండురంగారెడ్డి



**తిరుమలగిరి (సాగర్) నవంబర్ 22 ,(జనంసాక్షి):** మండలంలోని బట్టు వెంకన్న భావి తండా లో అనారోగ్యంతో బాధపడుతున్న పలు కుటుంబా లను బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శనివారం బట్టు వెంకన్న బావి తండా లోని వారి ఇంటికి వెళ్లి ,పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. జటావత్ గాసి నాయక్ ,జటావత్ బుజ్జి నాయక్ ,మెగావత్ హరోజన్ నాయక్ , నలావత్ మల్లేశ్వరి, ఆంబోతు హనిమి లకు ఆయన ఆర్థిక సహాయం చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని ,ఆర్థికంగా చేయూత అవసరం ఉన్న వారికి ఆర్థిక చేయూతని అందించడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పమ్మి జనార్దన్ రెడ్డి, బుర్రి రామ్ రెడ్డి, జటావదేవు నాయక్, హనుమాన్ నాయక్ ,పాండు నాయక్ ,గజ్జల శివారెడ్డి ,గజ్జల నాగార్జున రెడ్డి , ఇస్రం లింగస్వామి , షేక్ అబ్దుల్ కరీం తదితరులు ఉన్నారు.

# షేక్ మహబూబ్ పాషా ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నసంతర్పణ కార్యక్రమం

గుర్రంపోడు:నవంబర్ 22(జనంసాక్షి) నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో సామాజిక ఐక్యత,మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఒక గొప్ప కార్యక్రమం జరిగింది. ఇక్కడి సన్నిధానంలో శ్రీ అయ్యప్ప హనుమాన్ మండల దీక్ష చేపట్టిన స్వాములకు శనివారం రాయల్ చికెన్ సెంటర్ యజమాని షేక్ మహబూబ్ పాషా అన్న సంతర్పణ నిర్వహించి తన పెద్ద మనసు చాటుకున్నారు. గత కొంతకాలంగా మహబూబ్ పాషా కుల మతాలకు అతీతంగా ప్రతి సంవత్సరం స్వాములకు ఒకరోజు భిక్ష (అన్నసంతర్పణ) ఏర్పాటు చేస్తూ వస్తున్నారు. హిందూ,ముస్లిం అనే తేడా లేకుండా అందరూ ఒక్కటే అనే గొప్ప భావాన్ని తన ఆచరణ ద్వారా సమాజానికి చాటి చెబుతున్నారు. ఈ సందర్భంగా షేక్ మహబూబ్ పాషా మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా స్వాములకు అన్న సంతర్పణ చేయడం తనకు ఎంతో సంతోషాన్ని,ఆత్మ సంతృప్తిని కలిగించిందని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు మత సామరస్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ స్ఫూర్తిదాయకమైన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, స్థానికులు,అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. మహబూబ్ పాషా చేస్తున్న ఈ సేవను ప్రతి ఒక్కరూ అభినందించారు.





# నూతన కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ నవంబర్ 22(జనం సాక్షి) మండల పరిధిలోని దండు మల్కాపురం గ్రామ గీత కార్మిక సహకార సంఘం నూతన పాలకవర్గాన్ని కో-ఆపరేటివ్ ఇన్‌స్పెక్టర్ దశరథ పర్యవేక్షణలో, మండల గీత సంఘం ఉపాధ్యక్షుడు సందగళ్ళ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బుర్ర స్వామి గౌడ్, ఉపాధ్యక్షుడిగా గోపి ఐలయ్య, కార్యదర్శిగా తంతెనపల్లి కిషన్ గౌడ్ ఎన్నికవ్వగా, డైరెక్టర్లుగా బుర్ర ముత్యాల గౌడ్, సుంకరీ సత్యనారాయణ గౌడ్, కొయ్యడ సుధాకర్ గౌడ్, కలగొని అశోక్ గౌడ్, మునుకుంట్ల ప్రభాకర్ గౌడ్, మునుకుంట్ల హరికృష్ణ గౌడ్ లు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో కాటమ మహేశ్వర స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ కలగొని శ్రీధర్ గౌడ్, గుండు శ్రీహరి గౌడ్, పబ్బు శ్రీను గౌడ్, పల్లె గాడి దర్శన్ గౌడ్, బుర్ర శివ గౌడ్, బుర్ర విజయ్ గౌడ్, పుర శ్రీకాంత్ గౌడ్, శివ మహేష్ గౌడ్, పొట్లపల్లి శివ గౌడ్, సుంకరి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఇందిరా మహిళా శక్తి పథకంచీరల పంపిణీ ని విజయవంతం చేయాలి

## తహశీల్దార్ సరోజ పావని

**మాడ్గులపల్లి నవంబర్ 22(జనంసాక్షి):** తెలంగాణరాష్ట్రం లో కోటిమంది మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా చేపట్టినచీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాడ్గుల పల్లి మండల తహశీల్దార్ సరోజ పావని అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల మహిళా సమైఖ్యకార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇందిరా మహిళాశక్తి పథకం ద్వారా పొదుపు సంఘాలలో ని మహిళలకు అందించనున్నగ్రామసమైఖ్యలకుపంపిణీ చేశారు. ఈసందర్భంగాఆమెమాట్లాడుతూ మహిళల ఆత్మ గౌరాన్ని పెంపొందించేలా రాష్ట్ర ప్రభుత్వం పొదుపు సంఘాల లోని మహిళలకు అందిస్తున్న చీరలను అర్హులైన ప్రతిఒక్కరికి అందించి ఇందిరా మహిళా శక్తి పథకం చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ వంశీధర్, ఏపిఎంమధుసూదన్, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు కొండ సావిత్రమ్మ, కార్యదర్శి మారేపల్లి లక్ష్మీరెడ్డి, కోశాధికారి పుల్లెంల యాదమ్మ, సీసీలు రమణ, ప్రసాద్, సైదులు,లతో పాటు మండల పరిధిలోని వివోఏ లు తదితరులు పాల్గొన్నారు.





## చీకటిని మరిపించే వీధి దీపాలను వెలిగించలేరా : ఎండి. సలాం

**ఖమ్మం, నవంబర్ 22 (జనంసాక్షి):**
ఖమ్మం నగరంలో ప్రధాన కూడలలో వీధి దీపాలు లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్న పట్టించుకొని అధికారులు. ప్రధానంగా స్థానిక నరసింహస్వామి గుడి మెట్ల దగ్గర గత రెండు నెలలుగా వీధి పొడుగున వీధి దీపాలు పాడైపోయాయి. ఈరోజు స్థానిక నరసింహస్వామి గుట్ట దగ్గర డివిజన్ ఇంచార్జి దుర్గానాథ్ అధ్యక్షతన జరిగిన సమావేశం జరిగింది. ఈ సమావేశం లో సలాం మాట్లాడుతూ రాత్రి అయితే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాదచారులకు చాలా ఇబ్బందిగా మారింది. ఈరోడ్ కొత్త బస్టాండ్ ప్రధాన రహదారి కావడం తో ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కుంటున్నారు అని సలాం అన్నారు. అదే విధంగా జిల్లా కార్యవర్గ సభ్యులు యానాల సాంబశివరెడ్డి మాట్లాడుతూ దొంగల ముఠా తిరుగుతునారు మరియు గంజాయిముఠా కూర్చుంటున్నారు అని అన్నారు. చీకట్లో కుక్కలు వెంటపడుతున్నాయి. ఈ రొండు నెలల కాలంలో మనుషులు కనపడక ఆక్సిడెంట్స్ అవుతున్నాయి అని అన్నారు. దీని గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తే మున్సిపాలిటీ లో బల్బులు లేవు అని చేతులు ఎతేస్తున్నారు వచ్చాక చేస్తాం అంటునారు. ఈ సమస్యను కమిషనర్ గారు వెంటనే పరిష్కరించాలి అని సాంబశివ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మహమ్మద్ సలాం, యానాల సాంబశివరెడ్డి, నూనె శశిధర్, కృష్ణమూర్తి,జాలా నరసింహారావు ఎండి మజీద్ ఎండి రహిమాన్ షేక్ చానా డి. శేఖర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సామినేని హంతకులను వెంటనే అరెస్టు చేయాలి

### ఈ నెల 25 న కలెక్టరేట్ వద్ద నిరసన : సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్

**ఖమ్మం రూరల్, నవంబర్ 22 (జనంసాక్షి)**
చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో అక్టోబర్ 31 వ తేదీన హత్యకు గురైన సీపీఎం రాష్ట్ర నాయకులు సామినేని రామారావును హత్య చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పోలీసులను డిమాండ్ చేశారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్ లో సీపీఎం ఖమ్మం రూరల్ మండల విస్తృతస్థాయి సమావేశం తోట పెద్ద వెంకటరెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ...సామినేని రామారావు హత్య జరిగి 23 రోజులవుతున్న నిందితులను అరెస్టు చేయకపోవడం హేయమైన చర్య అన్నారు. హత్య కేసులో ఎటువంటి పురోగతి లేకుండా వ్యవహరిస్తూ ఎక్కడి వేసిన గొంగళి అక్కడే మాదిరిగా పోలీసులు కేసును నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రామారావు హత్య కేసులో కాంగ్రెస్ నాయకులను తప్పించేందుకు కాలయాపన చేస్తున్నారన్నారు. రామారావు సతీమణి స్వరాజ్యం ఫిర్యాదు చేసిన నిందితులపై ఎటువంటి విచారణ జరగకపోవడం భాదకరమన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ చేసి హత్య కేసులో




నిందితులను వెంటనే రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. సామినేని రామారావు హత్యను నిరసిస్తూ ఈ నెల 25న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని మండల ప్రజలను కోరారు. హత్యలతో కమ్యూనిస్టులను అడ్డుకోవాలని చూస్తే అంతే వేగంతో ముందుకు వస్తామని హెచ్చరించారు. కమ్యూనిస్టు నాయకులను హత్య చేసి తమ పబ్బం గడుపుకునేందుకు అధికార పార్టీ నాయకులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. సామినేని రామారావు హత్యను నిరసిస్తూ లౌకిక శక్తులు,ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పొన్నెకంటి సంగయ్య,నందిగామ కృష్ణ, వడ్లమూడి నాగేశ్వరరావు,నాయకులు యామిని ఉపేందర్, నాగేశ్వరరావు,రామయ్య, కరుణాకర్, అర్వపల్లి శ్రీను, వైకుంఠం, వై.ప్రసాదరావు, పొన్నం వెంకటరమణ, నరేష్,గురవయ్య,చావా నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, నారాయణరావు, లాల్ బాబు, మురళి, కృష్ణారెడ్డి, నాగయ్య, భాస్కర్,ఆంటోనీ,శ్రీనివాసరావు,వర కుమార్ పల్లె శ్రీనివాసరావు,రాంబాబు,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మగాని కోటమ్మ సేవలు మరవలేనివి

### మృతురాలి బంధువులను పరామర్శించిన మండల మాజీ జడ్పిటిసి సభ్యుడు మల్లి బాబు యాదవ్

**కామేపల్లి,నవంబర్ 22 (జనంసాక్షి):**
కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బొమ్మగాని కోటమ్మ ఇటీవల అనారోగ్యం తో మరణించడం



వలన శనివారం జరిగిన దశ దిన కర్మ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని కోటమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. మృతురాలి కుటుంబసభ్యులను, బంధువులు ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. బీసీ ఎస్సీ ఎస్టీల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని,వారు అన్నారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకున్న కాంగ్రెస్ పార్టీని మనమంతా స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై అవసరం ఉందని కార్యక్రమానికి వచ్చిన కార్యకర్తలతో ఇష్టా గోష్టి లో మల్లిబాబు యాదవ్ మాట్లాడారు ఈ కార్యక్రమంలోబానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్ మృతురాలికుమారులు బొమ్మగానే ఉపేందర్ బొమ్మగాని రమేష్ బొమ్మగాని శంకర్ బొమ్మగాని సురేష్, సుమలత,బొమ్మగాని పిచ్చయ్య గురవయ్య శ్రీను, సురభి రమేష్ నాగేశ్వరరావు అనంతుల శ్రీను,పల్లె వెంకట్రాములు, బోనేపల్లి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగులకు క్వార్టర్స్ కేటాయింపు

**టేకులపల్లి, నవంబర్ 22(జనంసాక్షి):**
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జిఎం వి.కృష్ణయ్య ఆదేశాల తో హైటెక్ కాలనీ టేకులపల్లిలో గల సి ఈ ఆర్ క్లబ్‌నందు



ఏరియా సింగరేణి ఉద్యోగులకు యం.డి. క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ లో ఫ్రెష్ ఎలాట్ మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ కొరకు ధరఖాస్తు చేసుకున్న అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భము గా ఎస్ ఓ టు జీఎం రామస్వామి మాట్లాడుతూ హాజరై అర్హత కలిగిన వారికి క్వార్టర్ అలాట్మెంట్ ఉత్తర్వులు జారిచేయ బడతాయని, అలాగే క్వార్టర్ ఎలాట్ మెంట్ కమిటి వారు పూర్తి పారదర్శకంగా, ఎలాంటి సిఫార్సులకు తావు లేకుండా నిబందనలకు అనుగుణంగా క్వాటర్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీరు ఆర్వీ నరసింహరాజు, డిజియం (పర్సనల్) అజ్మీర తుకారాం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి.సుధాకర్, నాగేశ్వరరావు,జూనియర్ అసిస్టెంట్ జి.వీరన్న, ఉద్యోగులు పాల్గొన్నారు.




### ప్రీ ప్రైమరీ పాఠశాల ఎంపికలో జరిగిన అవకతవకల పై

## సమగ్ర విచారణ జరిపించాలి

### అనర్హులకు ఇచ్చిన పోస్టింగ్లను రద్దు చేసి నూతన నియామకం చేపట్టాలి
### డిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా

**టేకులపల్లి, నవంబర్ 22(జనంసాక్షి):**
టేకులపల్లి మండలంలోని స్టేషన్ తడుకలపూడి తావుర్య తండా ప్రాథమిక పాఠశాలలో జరిగిన టీచర్,ఆయా పోస్టింగ్ లో అవకతవకలు పై సమగ్ర విచారణ జరిపించి అర్హులైన వారికి పోస్టింగ్ ఇవ్వాలని డి ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించి, వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాలో ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కోశాధికారి గుగులోతు సూర్య ప్రకాష్,జిల్లా ఇంచార్జి శ్రీకాంత్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ప్రీ ప్రైమరీ స్కూళ్లలో టీచర్,ఆయ పోస్టుల నియామకాలలో అన్హరులకు పోస్టింగ్లు ఇచ్చి నిజమైన అర్హులకు మోసం చేశారని, దీనిపై సమగ్ర విచారణ జరిపించి అర్హులైన వారికి పోస్టింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్టేషన్ తడికలపూడి తావుర్య తండా గ్రామపంచాయతీ ప్రీ ప్రైమరీ స్కూల్లో టీచర్,ఆయా పోస్టులకు నిబంధనలకు విరుద్ధంగా నియమించా రని,అన్ని అర్హతలు ఉన్నవారికి ఇవ్వలేదని అన్నారు నిబంధనల ప్రకారం ప్రీ ప్రైమరీ పాఠశాల పరిధిలోని హ్యాబిటేషన్ ప్రకారం గ్రామపంచాయతీ పరిధిలోని అభ్యర్థులను పరిశీలించాలనే నిబంధనఉన్నప్పటికీ, పక్క పంచాయతీ అభ్యర్థిని నియమించారని, ఇంటర్మీడియట్ మెరిట్ ప్రతిపాదికన నియామకం జరిపించాల్సి ఉన్నప్పటికీ, తక్కువ మార్కులు ఉన్న అభ్యర్థునీ నియమించారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ప్రీ పైమరి నియామకాలను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా, మండల నాయకులు శ్రీధర్,శ్రీహరి, గణేష్, జగదీష్, పవన్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## చీకటిని మరిపించే వీధి దీపాలను వెలిగించలేరా : ఎండి. సలాం

**చింతకాని, నవంబర్ 22 (జనం సాక్షి)**
భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరావు పిలుపుమేరకు చింతకాని మండల అధ్యక్షులు కొండా గోపి గారి ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. రాబోవు రోజుల్లో పార్టీ బలోపేతానికి బూతు స్థాయి కమిటీలు ఏర్పాటు చేసుకొని ప్రజా సమస్యల పైన పోరాటం చేసే దిశగా మార్గదర్శకం చేసుకొని, రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో అన్ని స్థానాలలో పోటీ చేయాలని ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు గుగులోత్ నాగేశ్వరరావు గారు హాజరుయారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనగాని రామారావు, కోరిపెల్లి శ్రీను, ప్రధాన కార్యదర్శిలు గోదా మంగయ్య, ఇమ్మడి సత్యనారాయణ,ఉపాధ్యక్షులు బక్క సత్యమూర్తి, చింతలా కృష్ణా,ఓబీసీ నాయకులు చింతలా తాతరావు, బూత్ అధ్యక్షులు అంజనా




సిధార్ధ, కుందాం అనంతరెడ్డి, గోపి నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పంట స్వీకరణలో ఆటంకాలు సృష్టించొద్దు

## నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



**రామన్నపేట,నవంబర్ 22 (జనంసాక్షి)** రైతులు పండించిన పంట స్వీకరణలో ఆటంకాలు సృష్టించొద్దని అలా జరిగితే కలెక్టరేట్ ను ముట్టడి స్తామని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అధికారులను,మిల్లర్లను హెచ్చరించారు. శనివారం రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు మందడి సాగర్ రెడ్డి పండించిన వడ్లను గ్రామంలో కాంటా వేసి మిల్లుకు పంపించిన తర్వాత, మిల్ యాజమాన్యం వడ్లు దించుకోవడానికి నిరాకరించిన విషయంపై నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.నిబంధనల మేరకు అన్ని సక్రమంగా ఉన్నా వడ్లు ఎందుకు దించుకోవడం లేదని ప్రశ్నించగా పైనుండి ఒత్తిడి ఉంది బిఆర్ఎస్ పార్టీ నాయకుల పంట దించుకోవద్దని చెప్పారు అనే సమాధానం మిల్ నిర్వాహకులు ఇవ్వడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ గారికి ఫోన్ కాల్ ద్వారా సంప్రదించగా వారు స్పందించక పోవడంతో, సివిల్ సప్లై డిస్ట్రిక్ట్ మేనేజర్‌తో ఫోన్ ద్వారా మాట్లాడి దీనిపై వివరణ కోరారు.అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిడిలతో వివక్షకు పాల్పడితే సహించబోమని హెచ్చరించారు.రైతు పండించిన పంటకు హక్కుగా లభించాల్సిన పంట కొనుగోలు ప్రక్రియలో జాప్యం జరుగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.రైతు పండించిన పంటను వడ్లు రెండు గంటలలోపు దించుకోకపోతే బిఆర్ఎస్ పార్టీ నేతృత్వంలో కేటీఆర్, హరీష్ రావు లతో కలిసి భువనగిరి కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బందెల రాములు, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్,వేమవరం సుధీర్ బాబు, గొరిగి నరసింహ, మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్, ఎస్.కె చాంద్, మందడి సాగర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గర్దాస్ విక్రమ్,కార్యదర్శి రవ నరసింహ, మంటి లింగస్వామి, రాస వెంకటేశ్వర్లు,ఆవుల శ్రీధర్, గర్దాస్ కరుణాకర్, సింగన బోయిన సత్యనారాయణ, నల్ల సైదులు, పడాల వెంకటేశం, నల్ల చంద్రయ్య, మంటి బిక్షమయ్య, గర్దాసు శ్రీకాంత్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిని పట్టించుకోని కొడుకుల సేల్ డీడ్ రద్దు



**మాధ్గులపల్లి (తిప్పర్తి) నవంబర్ 22 (జనంసాక్షి):** వృద్ధాప్యంలోఉన్నతల్లిదండ్రులను పట్టించుకోవడం లేదంటూ తిప్పర్తి మండలం రాజుపేట గ్రామానికి చెందిన లోకాని కోటయ్య జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి ఫిర్యాదు చేశారు . బాధితుడు తన పెద్ద కుమారుడికి 1,17 గుంటకల చిన్న కుమారుడికి 1, 17 గుంటల భూమిని సేల్ డిడ్ చేయగా తల్లి దండ్రుల పాలన పాలన చూడని కన్నకొడుకులపేరున ఉన్నటువంటి వ్యవసాయ భూమిని తిరిగి తండ్రి కోటయ్య పేరు మీదకు బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు కనీ పెంచిన కుమారులు తమను నిర్లక్ష్యం చేయగా తమ గోడును విని తన భూమిని తిరిగి తన పేరున ఇచ్చిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నల్లగొండ ఆర్ డి ఓ తోపాటు తిప్పర్తి తాసిల్దార్ ఆర్ రామకృష్ణ . సర్కిల్ ఇన్స్ పెక్టర్ కొండల్ రెడ్డి. ఎస్ఐ శంకర్ లకు కోటయ్య కృతజ్ఞతలు తెలిపాడు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణి కార్యక్రమం



**మర్రిగూడ, నవంబర్ 22 (జనంసాక్షి )** ఇందిర మహిళా శక్తి చీరల పంపిణి కార్యక్రమం శనివారం మర్రిగూడ మండల కేంద్రంలోని రైతు వేదిక లో నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రిగూడ తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ చీరల పంపిణీ' కార్యక్రమం పారదర్శకంగా సమర్థవంతంగా జరగడానికి పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని. మర్రిగూడ మండలానికి 10,083 చీరలు మంజూరయ్యాయి.ఈ పథకానికి 18 ఏళ్లు దాటిన మహిళలు అందరికీ ఈ పథకం కింద చీరలు అందిస్తారు. ప్రతి మహిళకు ఇంటింటికి తిరిగి పంపిణీ చేస్తారని చీరల పంపిణీలో అక్రమాలకు తావు లేకుండా చీరను అందుకున్నట్టుగా మహిళ ఫొటోను యాప్‌లో తప్పనిసరిగా తీసుకోవాలి. సభ్యులకు వారి ఆధార్ నంబర్‌తో యాప్‌లో ఫొటో తీసుకున్న తర్వాతే చీరలను అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ ఎంపీడీవో మునయ్య, ఏపీఎం వెంకటేశ్వర్లు, మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మరిగూడ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్, మర్రిగూడ మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, సత్తిరెడ్డి, సిర్పంగి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీలలో జడ్పీహెచ్ఎస్ చిన్నకాపర్తి విద్యార్థుల అద్భుత ప్రతిభ

**నల్లగొండ, నవంబర్ 22 (జనంసాక్షి)** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నకాపర్తి చిట్యాల మండలం విద్యార్థులు మత్స్యగిరి ,అఖిల , విశ్వ సాయి ప్రత్యూష ,సిరి ,ఇందు,మహాలక్ష్మి ,నితీష్ కుమార్, శరత్ నల్లగొండ జిల్లాస్థాయి అండర్ 14 మరియు అండర్ 17 విభాగాలలో యోగా పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కాబడి కరీంనగర్ జిల్లా జడ్పీహెచ్ఎస్ వెలిశాలలో నిర్వహించబడిన రాష్ట్రస్థాయి యోగా పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా చిట్యాల మండల విద్యాధికారి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సైదా నాయక్ గారు యోగా పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ అందరు విద్యార్థులు కూడా శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి ప్రతిరోజు యోగా చేయాలని కోరారు. అదేవిధంగా వివిధ ఆటల పోటీలలో మరియు ప్రతిభా పరీక్షలలో జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో యోగా పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు భూపాల్ రెడ్డి, బాలకృష్ణ, నయీముద్దీన్ , రేవతి,అష్రఫ్ ,మాధవి, సాయిబాబా చంద్రశేఖర్, గఫార్ ,శ్రీలత నవ్య మరియు శిరీష అభినందించారు.

## లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల నిరసన

**నాలుగు లేబర్ కోడ్ ల నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలి**

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య**

**మర్రిగూడ, నవంబర్ 22 (జనం సాక్షి)** మర్రిగూడ మండలం లోని పాత బస్టాండ్ సెంటర్లో శనివారం సిఐటియు ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం నవంబర్ 20న విడుదల చేసిన నాలుగు లేబర్ కోడ్ ల అమలు చేయాలని జారీ చేసిన నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని రాస్తారోకో చేయడం జరిగింది. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దు చేసిన మోడీ సర్కార్ కార్పొరేట్లకు ఊడిగం చేసేలా నాలుగు లేబర్ కోడ్ ఉన్నాయి అని వాటికీ వ్యతిరేకిస్తూ నిరసన చేయడం జరిగింది. దేశ కార్మిక వర్గం సుదీర్ఘకాలం అనేక త్యాగాలు ఆందోళనలు పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలు కాలగర్భంలో కలిసిపోయాయిఅని ఐదేళ్లుగా ఈ చట్టాలను నిర్వీరావం చేయాలని చూస్తున్నా మోడీ ప్రభుత్వం అప్పటినుంచి కార్మికుల ఆగ్రా జ్వాలాలకు భయపడుతూ వెనకడుగు వేస్తూ వచ్చింది. ఇప్పటికైనా నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల పక్షాన నిలబడి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో కార్మిక వర్గం ఏకమై ఉద్యమాలు పోరాటాలు చేస్తాయని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్యార యాదగిరి, ఒంపు ముత్తమ్మ, మర్రి ఇందిరమ్మ,ఐతపాక పద్మ,దుర్గమ్మ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తాళ్ల వెంకటేశ్వర్లు ఔదార్యం

### మృతుల కుటుంబాలకు 10 వేలు ఆర్థిక సహాయం





**వేములపల్లి నవంబర్ 22 (జనంసాక్షి):** వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన తాళ్ల వెంకటేశ్వర్లు ఔదార్యం తో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఇరువురు కుటుంబాలకు టివిటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆమనగల్లు గ్రామానికి చెందిన ఎల్కచర్ల రాములమ్మ,బంటు మట్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. స్థానికుల ద్వారావిషయం తెలుసుకున్న టి.వి.టి ఫౌండేషన్ వ్యవస్థాప కులు, శ్రీపార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు తన వంతు తక్షణ సహాయంగా ఒక్కొక్కరి కుటుంబానికి రూ.5 వేల చొప్పున 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఆపద సమయంలో ఆపద్బాంధవుడుగా నిరుపేద కుటుంబాలను అండగా ఉండి ఆదుకుంటున్న చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు కు మృతుల కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టివి టి ఫౌండేషన్ సభ్యులు పేర్ల గోపి ముండ్ల లింగరాజు యాదవ్ , గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ వలంపట్ల ఝాన్సీ ప్రవీణ్ , తాజా మాజీ ఉపసర్పంచ్ కోలా సైదులు నాయకులు మేక మాణిక్యం కోలగోపి, రమేష్,అఖిల్, పటేల్ , మేక జయరాజు, చింతకాయల వీరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# 316 సర్వే నెంబర్లు స్మశానవాటిక నిర్మించవద్దని వినతి పత్రం అందజేత



**మర్రిగూడ, నవంబర్ 22 (జనం సాక్షి)** మర్రిగూడ మండలంలోని రాజపేట తండ గ్రామపంచాయతీ పరిధిలోని 316 సర్వే నెంబర్లు నూతనంగా ఏర్పాటు చేయబోయే స్మశాన వాటిక నిలిపివేయాలని ఆ ప్రాంత రైతులు మర్రిగూడ మండల తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. గతంలో సర్వేనెంబర్ 288లో నిర్మాణ పనులు మొదలుపెట్టారు. కానీ అక్కడున్న రైతులు తమ ప్రాంతంలో వద్దని పనులను నిలిపివేశారని ఇప్పుడేమో ఆ గ్రామానికి సంబంధించిన భూమిలు లేనందున మర్రిగూడ గ్రామానికి సంబంధించిన రైతులు భూములు ఉన్నాయి కాబట్టి 316 సర్వేనెంబర్ నిర్మించాలని చూస్తున్నారని. 316 సర్వే నెంబర్లు మండల అమ్మ శివాలయం ఉంది కాబట్టి రైతులు నిత్యం పూజా కార్యక్రమాలు చేస్తున్నందున స్మశాన వాటిక నిర్మాణం చేపట్టవద్దని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పగడాల లింగయ్య, మాధగోని చిన్నబ్బాయి, పగడాల ముత్యాలు, పగడాల శ్రీరాములు,గుని గంటివెంకటేష్,పగడాల స్వామి, పగడాల రఘు, గునిగంటి శ్రీరాములు, మాధగోని పెద్దబ్బయ్య పాల్గొన్నారు.

# అన్నం శ్రీనివాసరావు సేవలు ఎనలేనివి



ఖమ్మం, (జనంసాక్షి):
ఎందరో అనాధలు, అభాగ్యులను చేరదీసి వారికి అనేక రకాలుగా సేవలు అందిస్తున్న సామాజిక సేవకుడు, సంఘసంస్కర్త అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకులు అన్నం శ్రీనివాసరావు సేవలు ఎనలేనివి అని టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామనారాయణ పేర్కొన్నారు. శనివారం ఖమ్మంలో జరిగిన యూనియన్ జిల్లా కమిటీ కార్యవర్గ సమావేశంలో అన్నం శ్రీనివాసరావును ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ గజమాలతో శాలువా కప్పి, ప్రశంసా పత్రంతో కూడిన మెమొంటోను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామనారాయణ మాట్లాడుతూ ఖమ్మంలో అన్నం ఫౌండేషన్ ద్వారా అనేక సేవలందిస్తున్న అన్నం శ్రీనివాసరావు జిల్లాలో చేస్తున్న సేవలను కొనియాడారు. మనుషులు సైతం సంఘటన స్థలానికి వెళ్లేందుకు వీలుకాని ప్రదేశాలకు వెళుతూ అక్కడ పడి ఉన్న శవాలకు దహన సంస్కారాలు నిర్వహించటం అందరి వల్ల కాదన్నారు. సొంత వారిని సైతం దూరం చేసిన కరోనా మహమ్మారికి బలై ప్రాణాలు వదిలిన ఎందరినో వారి సొంత కుటుంబ సభ్యులు పట్టించుకోకుండా వదిలేసిన అనేక సంఘటనలలో అన్నం శ్రీనివాసరావు దగ్గరుండి దహన సంస్కారాలు నిర్వహించటం ఆయన చేసిన సేవలు విలువ కట్టలేనివని అన్నారు. అన్నం శ్రీనివాసరావు చేసిన సేవలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. సన్మాన గ్రహీత అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటివరకు అనేక వేలాది అనాధ శవాలకు దహన సంస్కారాలు చేసినట్లు వెల్లడించారు. కరోనా సమయంలో దాదాపు 2000 కరోనా బారిన పడి మృతి చెందిన వారికి దగ్గరుండి దహన సంస్కారాలు చేశానని తెలిపారు. వందలాదిమంది మతిస్థిమితం లేని అనాధలు, అభాగ్యులను చేరదీసి వారికి సరైన వైద్యం అందించి కోలుకున్న తర్వాత కుటుంబ సభ్యులకు అప్పగించడం జరుగుతుందన్నారు. తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాలలో తన అవసరం మేరకు పోలీస్ వ్యవస్థ ఇతర సామాజిక సంఘ సేవకులు అందించిన సమాచారం మేరకు అక్కడ వారికి సేవలందించానని వివరించారు. ఖమ్మంలో తన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నం ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో దాదాపు 200 మంది గుడ్డి, చెవుడు, మూగ, వయోవృద్ధులు ఉన్నారని కొంతమంది మంచానికే పరిమితమైన వారు సైతం ఉన్నారని వారందరికీ నిత్యం బాగోగులు చూసుకుంటూ వారి అవసరాలు తీరుస్తున్నామని చెప్పారు. దీంతోపాటు గత ఎన్నో ఏళ్లుగా రైలు ప్రమాదంలో చనిపోయి ఛిద్రమైన భాగాలను సైతం ఒక్కొక్కటిగా చేర్చిన అనేక సంఘటనలను గుర్తు చేశారు. మనుషులకే కాకుండా ప్రాణాలు వదిలిన మూగ జీవులకు సైతం తాను అవసరమైన మేరకు సేవలందిస్తున్నానని తెలిపారు. ఏదైనా ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయిన అనేక సంఘటనలో పోలీసు డిపార్టుమెంటు, సామాజిక సేవకులు, అక్కడివారు ముందుగా తనకు సమాచారం ఇస్తారని వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి అవసరమైన సేవలందించటం తనకు అలవాటుగా మారిందన్నారు. తన ప్రాణం ఉన్నంత వరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైస పాపారావుతో పాటు రాష్ట్ర, జిల్లా, నగర నాయకులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ సత్యసాయిబాబా శతజయంతి వేడుకలు

సూర్యాపేట (జనంసాక్షి):
భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి శతజయంతి వేడుకలను నేడు జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా గల సత్రం బజారులో ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్ వెంకటరమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి ఉదయం సుప్రభాతం, 100 జ్యోతులతో మహానగర సంకీర్తనతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని చెప్పారు. అనంతరం రుద్రాభిషేకం, ముఖ్య అతిథులతో జ్యోతి ప్రజ్వలన, బాలవికాస్ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు జరుగనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం నారాయణ సేవ ఏర్పాటు చేయబడుతుందని, సాయంత్రం 6 గంటలకు భజనలు నిర్వహించి మహా హారతితో వేడుకలు ముగిస్తామని తెలిపారు. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మోడల్ డెమో ఫామ్ ను సందర్శించిన రైతులు





బూర్గంపహాడ్ నవంబర్ 22 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు బూర్గంపహాడ్ మండలం మోరంపల్లి బంజర గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన మోడల్ డెమో ఫామ్ ను కరకగూడెం, దుమ్ముగూడెం, చర్ల మండలాల కి సంబంధించిన రైతులు సందర్శించారు. తక్కువ భూమిలో కూరగాయల పంట, బంతి పూల మొక్కలు, కౌజు పిట్టలు, మేకలు, చేపల పెంపకానికి ఏర్పాటు చేసిన షెడ్డు నిర్మాణాన్ని పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏ పీ ఓ విజయలక్ష్మి, ఈ సి వెంకట్, టి ఏ స్వాతి, సీసీ, వివోఏ భారతి పాల్గొన్నారు.



## యాచకులకు దుప్పట్లు పంపిణీ చేసిన మదర్ థెరిస్సా అవార్డు గ్రహీత శివ లీల

కనగల్, నవంబర్ 22 (జనంసాక్షి)
ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ సమీపంలో గూడు నీడ లేక ఉంటున్న యాచక వృద్ధులకు న్యూ కంబాల శివ లీల ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు, గ్రామీణ వైద్య రాలు, మదర్ థెరిస్సా అవార్డు గ్రహీత శివ లీల ఆధ్వర్యంలో మిర్యాలగూడ వాసి జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ షరీఫ్ మదిహ కూతురు సాదియా సహకారంతో దుప్పట్లను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివలీల మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తమ పుట్టినరోజు, పెళ్లిరోజు సందర్భంగా తమ వంతు సహకారం అందిస్తే నిరుపేదలకు, అభాగ్యులకు, వృద్ధులకు ఎంతో తోడ్పాటు ఇస్తుందని ఆమె సందర్భంగా తెలియజేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన తహసిల్దార్ అమిన్ సింగ్

ఆత్మకూర్ (ఎస్) నవంబర్ 22 (జనంసాక్షి)
మండల కేంద్రంలోని పి ఎ సి ఎస్ (%ూాజూ%) ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, నెమ్మికల్ లోని మ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ అమిన్ సింగ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్వాహకులకు సూచనలు అందించారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేసి మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యం కొనుగోలు వివరాలను వెంటనే ట్యాబ్ లో నమోదు చేయాలని సూచించారు. పిఏసిఎస్ సెక్రటరీ లక్ష్మారెడ్డి ఆయన వెంట ఉన్నారు.





# నేటి బాలలే రేపటి దేశ పౌరులు

## కరస్పాండెంట్ ఆనంద్ రెడ్డి

కొండమల్లేపల్లి, నవంబర్ 22 (జనంసాక్షి):
నేటి బాలలే రేపటి పౌరులని బాలలు దేశ భవిష్యత్తు మార్గదర్శకాలని రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ ఆనంద్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్వాతంత్ర్య సమర యోధులు, భారత రత్న, మాజీ ప్రధాని స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఈ నెల 14 నుండి 21 వరకు బాలల దినోత్సవ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వారోత్సవాలలో విద్యార్థుల యొక్క సృజనాత్మకతను, ప్రతిభను గుర్తించేందుకుగాను చిత్రలేఖనము, వ్యాసరచన, ఉపన్యాసం, ఫ్యాన్సీ దుస్తుల పోటీ, సంభాషణ పోటీ, అక్షర క్రీడ, పాటలు, ఆటలను రోజుకో వేడుకను నిర్వహిస్తూ బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చివరిరోజు శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యార్థుల నృత్య ప్రదర్శనలతో వారోత్సవ వేడుకలు ముగిశాయన్నారు. అనంతరం బాలల దినోత్సవ వేడుకల్లో నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఆనంద్ రెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ నెహ్రూజీకి పిల్లలు అంటే చాలా ఇష్టమని నేటి బాలలే రేపటి పౌరులు అనే లక్ష్యంతో పిల్లల అభివృద్ధి కోసం అనేక సంస్కరణలు అమలు చేశారని అన్నారు. ఆయన కుటుంబం అంతా ప్రజల కోసం, దేశం కోసం త్యాగం చేశారని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని పిల్లలు అందరూ ఉన్నత చదువులు చదివి దేశానికి సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఫర్ హిన్ సుల్తానా, బాలయ్య, సుష్మ, శ్రీలత, శైలజ, నాగమణి, కళ్యాణి, విజయలక్ష్మి, సంధ్య, నిఖిత, కీర్తి, ధనలక్ష్మి, ధనమ్మ, అంకిత, ఎఫ్సిబా, శోభారాణి, సరస్వతి, స్వాతి, శోభారాణి, సువర్ణ, అనంతలక్ష్మి, మాధవి, కావ్య, సుజాత, శోభారాణి, సరస్వతి, స్వాతి, శోభారాణి, సువర్ణ, ఉమా లలిత, యశ్వంత్, డాన్స్ మాస్టర్ చిన్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలఅభివృద్ధి ప్రజల సంక్షేమమే ప్రభుత్వధ్యేయం

## కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగాల అనిల్ రెడ్డి

మాడ్గులపల్లి నవంబర్ 22 (జనంసాక్షి):
గ్రామాల అభివృద్ధి ప్రజల సంక్షేమమేముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వ ధ్యేయ మని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగాల అనిల్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కన్నెకల్ గ్రామంలో హరిజన వాడ నుండి వంగాలవారి గూడెం వరకు నూతనంగా నిర్మాణం చేయనున్న సిసి రోడ్డు పనులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కొండేటి శంకర్ ,నాయకులు మారేపల్లి లక్ష్మిరెడ్డి, కటకం.చెన్నయ్య, కాటేపల్లిదుర్గయ్య, కందూల అంజయ్య, కాటేపల్లి.సతీష్,పగిళ్ల.వెంకటేశ్వర్లు,గంటెకంప.రవి,తుమ్మలపాటికరుణాకర్,జొన్నలగడ్డ సత్య నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

